www.vishalabharati.com
epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్
16.04.2024
సంపుటి:2 సంచిక: 185

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక

## మంచి వర్షాలు కురుస్తాయ్

**భారత వాతావరణ శాఖ చీఫ్ మృత్యుంజయ్ మహాపాత్ర**



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
దేశంలో ఈఏడాది సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదు అవుతుందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. దీర్ఘకాల సగటు LPAతో పోలిస్తే వచ్చే రుతుపవనాల సీజన్‌లో 106 శాతం వర్షపాతం మిగతా 2లో



# ఆగస్ట్ 15 నాటికి రుణమాఫీ

- దొరలే ముఖ్యమంత్రులు కావాలా?
- పేదబిడ్డలు ఆ సీటు ఎక్కొద్దా?
- కాంగ్రెస్ ను ఓడించేందుకు కేసీఆర్ కుట్ర
- కూతురుని జైలు నుంచి విడిపించేందుకు బీజేపీతో కుమ్మక్కు
- ఐదు స్థానాల్లో బేరం
- ఎస్సీల వర్గీకరణ జరగాల్సిందే
- పదేండ్లు కేసీఆర్ ఎందుకు పట్టించుకోలేదు
- వందరోజులు కూడా కాలేదు నన్ను గద్దె దించుతారా?
- కేసీఆర్.. ఎంతమందికి డబుల్ ఇండ్లు ఇచ్చిండు?
- నారాయణపేట జనజాతర సభలో సీఎం రేవంత్ రెడ్డి



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
ఆగస్ట్ 15 నాటికి రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. దొరలే ముఖ్యమంత్రులు కావాలా? పేద ప్రజలు కావొద్దా? అంటూ ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో 15 ఎంపీ సీట్లలో కాంగ్రెస్‌ను గెలిపిస్తే ముదిరాజ్ బిడ్డను మంత్రిగా చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో 10శాతంగా ఉన్న ముదిరాజ్‌లకు కేసీఆర్ ఒక్క టికెట్ కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఈ సామాజిక వర్గానికి చెందిన ప్రజలను బీసీడీ నుంచి బీసీఏ గ్రూప్‌లోకి మార్చేందుకు సుప్రీంకోర్టులో పోరాడతామన్నారు. నారాయణపేటలో నిర్వహించిన 'కాంగ్రెస్ జనజాతర సభ'లో ఆయన మాట్లాడారు. సుప్రీం కోర్టులో కేసు నడుస్తున్నా.. పదేళ్లపాటు కేసీఆర్ పట్టించుకోలేదన్నారు. మరోవైపు ఎస్సీ వర్గీకరణ చేయాల్సిందేనని, వాళ్లకు న్యాయం జరగాల్సిందేని సీఎం అన్నారు. భవిష్యత్తులో మాదిగలకు మరిన్ని పదవులు ఇచ్చి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ''ఎన్ని కష్టాలు ఎదురైనా కాంగ్రెస్ కార్యకర్తలు ఈ జెండాను వదల్లేదు. కాంగ్రెస్ పార్టీ పేదలకు, బీసీలకు టికెట్లు ఇచ్చి గెలిపించింది. వెనుకబడిన సామాజిక వర్గాలకు న్యాయం చేయడంలో కాంగ్రెస్‌కు మించింది లేదు. నారాయణపేట మున్సిపాలిటీకి భూగర్భ డ్రైనేజీ మంజూరు చేస్తాం. రేవంత్ రెడ్డిని ఊడగొట్టాలని భాజపా జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అంటున్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కావాలని ఆమె ఎప్పుడైనా మోదీని అడిగారా? మక్తల్ వికారాబాద్ రైల్వే లైన్ కావాలని డిమాండ్ చేశారా?'' అని రేవంత్ ప్రశ్నించారు.

గడిచిన పదేళ్లలో కేసీఆర్ ఎంతమందికి రెండు పడక గదుల ఇళ్లు ఇచ్చారో చెప్పాలని రేవంత్ డిమాండ్ చేశారు. ''కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇళ్లు మంజూరు చేశాం. ఒక్కో ఇంటికి రూ.5 లక్షలు కేటాయించాం. బీసీలకు జనాభా దామాషా ప్రకారం నిధులివ్వాలి. వారికి న్యాయం చేసేందుకే బీసీ కులగణనకు తీర్మానం మిగతా 2లో




### తీర్పులను అనుకూలం కోసం కోర్టులపై
## తీవ్ర ఒత్తిడి చేస్తున్నారు

- సీజేఐకి లేఖలో మాజీ జడ్జిల ఆందోళన
- అనవసర ఒత్తిళ్లనుంచి న్యాయవ్యవస్థ స్వతంత్రతను రక్షించాలి
- స్వతంత్ర న్యాయవ్యవస్థకు బీజేపీ నుంచి ముప్పు
- కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**
తీవ్రమైన ఒత్తిడి, తప్పుడు సమాచారాల ద్వారా న్యాయవ్యవస్థను అణగదొక్కడానికి కొన్నివర్గాలు యత్నిస్తున్నాయని 21మంది సుప్రీం, హైకోర్టుల మాజీ న్యాయమూర్తులు సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్‌కు లేఖ రాశారు. సంకుచిత రాజకీయ, వ్యక్తిగత ప్రయోజనాల కోసం న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు అనైతికమే కాక, దేశ ప్రజాస్వామ్య విలువలకు హానికరమనీ, న్యాయవ్యవస్థ సమగ్రతను ఇవి దెబ్బతీస్తాయని పేర్కొన్నారు.

'తీర్పులను వారికి అనుకూలంగా మార్చుకుంటున్నారు' కొందరికి అనుకూలంగా ఉండే న్యాయ నిర్ణయాలను మిగతా 2లో



## కాంగ్రెస్.. రైతులను మోసం చేసింది

- వెన్నుపోటు పొడవడమే ఇందిరమ్మ రాజ్యమా
- కాంగ్రెస్ మాటలు విని రైతులు నట్టేట మునిగారు
- రైతులు ఆత్మహత్య చేసుకోవద్దు
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

వివరాలు 2లో

## పెద్దపల్లిలో గెలుపు మనదే

- బీజేపీకి రాష్ట్రంలో ఎదురుదెబ్బ తప్పదు
- కొందరు వలసవెళితే నష్టం ఏమీ లేదు
- వరంగల్ లోనూ బీఆర్ఎస్ దే గెలుపు
- అభ్యర్థి ఎంపికపట్ల సానుకూలత
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

వివరాలు 2లో






## ప్రతి గింజను కొంటాం

- గతం కంటే ఎక్కువ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశాం
- ఇప్పటి వరకు 2.69 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నాం
- బీజేపి, బీఆర్ఎస్ వి అసత్య ఆరోపణలు
- చరిత్రలో 70 రోజుల్లో 5 గ్యారంటీలను అమలు చేశాం

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
తెలంగాణ రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరితో రైతులు నష్టపోతున్నట్లు ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో ఏమాత్రం నిజంలేదని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, గత ప్రభుత్వం కంటే ఎక్కువ ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. కిషన్ రెడ్డి దీక్ష చేయడాన్ని తప్పుబట్టిన ఉత్తమ్, బీఆర్ఎస్, బీజేపీలు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవాలు లేవన్నారు. రాష్ట్రంలో పండిన ప్రతి గింజను తప్పక కొనుగోలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. గాంధీ భవన్‌లోని మీడియా సమావేశంలో మిగతా 2లో

## దొరికిపోయినందుకే మోడీ విమర్శలు

- ఎలక్టోరల్ బాండ్లు ఏ పార్టీకి ఎక్కువొచ్చాయో అందరికీ తెలుసు
- ముందుకు ఈడీ ఎంక్వైరీ.. ఆ తర్వాత బాండ్ల కొనుగోలు.. వెంటనే దర్యాప్తు బంద్
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

**నేనెందుకు రాజ్యాంగం మారుస్తా** వివరాలు 2లో






**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**
లోక్ సభ ఎన్నికలు 2024కు ముందు దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన ఎలక్టోరల్ బాండ్ల విషయంలో కాంగ్రెస్ ముఖ్యనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీపై విమర్శనాస్త్రాలు సంధించారు. ఎన్నికల బాండ్లల మిగతా 2లో

## పీఎస్‌లో జడ్పీటీసీ భర్త డ్యాన్స్

- సోషల్ మీడియాలో వీడియో వైరల్
- ఘటనపై ఎస్పీ చర్యలు
- ఎస్సై వీఆర్‌కు అటాచ్, హెడ్ కానిస్టేబుల్ సస్పెండ్



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాదేవపూర్ పోలీస్ స్టేషన్లో ఓ సినిమా పాటకు స్టెప్పులు వేసిన జడ్పీటీసీ భర్త శ్రీనివాస్ వైరల్ వీడియోపై ఉన్నతాధికారులు స్పందించారు. ఈ మేరకు ఠాణా పోలీసులపై ఎస్పీ కిరణ్ ఖరే చర్యలు చేపట్టారు. ఎస్సై కె.ప్రసాద్‌ను వీఆర్‌కు అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయగా హెడ్ కానిస్టేబుల్ ఎస్.శ్రీనివాస్‌ను సస్పెండ్ చేశారు. సోమవారం జిల్లాలోని మహాదేవపూర్ పోలీస్ స్టేషన్లో స్థానిక జడ్పీటీసీ భర్త గుడాల శ్రీనివాస్ డ్యాన్స్ చేయడంతో తీవ్ర కలకలం రేగింది. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ దుమారంగా మారింది. పోలీస్ స్టేషన్లో ఓ రాజకీయ నాయకుడు ఇలా వ్యవహరించడంపై తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తాయి. ఆయన డ్యాన్స్ చేసిన వీడియో సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం అయ్యింది. నెటిజన్లతో పాటు పలువురు ఈ ఘటనపై తీవ్రంగా ఖండిస్తూ పోస్టులు పెట్టారు. నిత్యం ప్రజలు తమ బాధలను చెప్పుకోడానికి పోలీస్ స్టేషన్‌కు వెళ్తుంటే, జడ్పీటీసీ భర్త శ్రీనివాస్ మాత్రం మిగతా 2లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily


# ఆగస్ట్ 15 నాటికి రుణమాఫీ



మొదటిపేజీ తరువాయి

చేశాం. భారాస ప్రభుత్వం పదేళ్లపాటు ఉద్యోగ నియామకాలు చేపట్టలేదు. కేసీఆర్ పదేళ్లలోనే వందేళ్ల విధ్వంసాన్ని సృష్టించారు. పాలమూరు బిడ్డ, పేదోడి బిడ్డ సీఎం అయితే దొరలు ఓర్వలేకపోతున్నారు. దొరలు మాత్రమే కుర్చీల్లో కూర్చోవాలా? పేద బిడ్డలు కూర్చోవద్దా? కేసీఆర్.. తర్వాత ఆయన కుమారుడు మాత్రమే సీఎం కావాలా? జైలులో ఉన్న బిడ్డను కాపాడుకునేందుకు భారాస పార్టీని మోదీకి తాకట్టుపెట్టారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని మోదీ కాళ్ల వద్ద ఉంచారు. భారాస ఓట్లన్నీ భాజపాకి మళ్లించాలని కేసీఆర్ చెబుతున్నారు. వందరోజులకే నన్ను గద్దె దించాలని కేసీఆర్ అంటున్నారు. పదేళ్లుగా అధికారంలో ఉన్న మోదీని గద్దె దించాలని ఎందుకు అనడం లేదు. ఆగస్టు 15 నాటికి రూ.2 లక్షల మేర రైతు రుణమాఫీ చేస్తాం'' అని రేవంత్ అన్నారు.

# ప్రతి గింజను కొంటాం

మొదటిపేజీ తరువాయి



మాట్లాడిన ఆయన, గతేడాది కంటే ఈ ఏడాది వారం ముందే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని తెలిపారు. ఇప్పటికే 6919 సెంటర్లలో ధాన్యం కొనుగోలు జరుగుతోందని, గత ఏడాది ఈ సమయానికి 331 ధాన్యం కేంద్రాలు మాత్రమే ప్రారంభించారని తెలిపారు. ఈ ఏడాది రబీలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెంచామని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా నిన్నటి వరకు 2.69 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. సిద్దిపేటలో గత ఏడాది ఈ సమయానికి ఒక్క ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదన్న ఆయన, ఈ ఏడాది మాత్రం సిద్దిపేట జిల్లాలో ఇవాళ్టికి 418 కొనుగోలు కేంద్రాలు నడుస్తున్నాయని వివరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు ఇప్పటికే అందుబాటులో ఉంచామని మంత్రి తెలిపారు. "తెలంగాణ ఆవిర్భావమైన మొదటి సంవత్సరం నుంచి ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలు విషయంలో ఈ సంవత్సరమంత సమర్థంగా, అంత నిజాయితీగా ఎన్నడు జరగలేదు. ప్రతి గింజనూ ఈ ప్రభుత్వం కనీసం మద్దతు ధర కంటే ఎక్కువకే తీసుకుంటుంది. ఇది మా గ్యారంటీ. ఈ ఏడాది మార్చి 25 తారీఖుకు మొదటి కొనుగోలు ధాన్యం కేంద్రం ఏర్పాటు చేశాం. ఏప్రిల్ 01 కంటే సుమారు వారం రోజుల కంటే ముందే చేయడానికి కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక అనుమతి తీసుకొని, కొనుగోలు నిర్వహించామని అన్నారు. కొన్ని కొనుగోలు కేంద్రాలు, మార్కెట్లలో రైతులకు కనీస మద్దతు ధర కంటే ఎక్కువ రేటు వస్తోందని ఉత్తమ్ వివరించారు. ధాన్యం ఎక్కువ ఉన్నచోట అదనపు కొనుగోలు కేంద్రాలు తెరిచేందుకు అధికారులకు అనుమతి ఇచ్చామన్న మంత్రి, అన్నదాతలు ఎవరూ ఆందోళన చెందొద్దని సూచించారు. వ్యవసాయ ఉత్పత్తులలో లాభనష్టాలను చూడకుండా రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందన్నారు. గత ప్రభుత్వం పౌర సరఫరాల శాఖను అస్తవ్యస్తం చేసిందని విమర్శించిన ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రతి జిల్లాలో రేషన్ బియ్యం రీసైక్లింగ్ మాఫియా తయారైందని ఆందోళన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలులో ప్రతి రైతుకు న్యాయం చేస్తామని, దేశ చరిత్రలో 70 రోజుల్లో 5 గ్యారంటీలను అమలు చేసిన ప్రభుత్వం తమదని వెల్లడించారు.

# పెద్దపల్లిలో గెలుపు మనదే

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఇటు కాంగ్రెస్‌కు.. అటు బీజేపీకి రాష్ట్రంలో ఒకేసారి ఎదురుదెబ్బ తగలబోతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. వరంగల్‌తో పాటు పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నేతలతో ఆయన విడివిడిగా సమావేశం నిర్వహించారు. వరంగల్‌లో చివరి క్షణంలో కడియం శ్రీహరి కుటుంబం పార్టీకి మోసం చేసిన వ్యవహారంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుందని తెలిపారు. కొందరు నాయకులు వలస వెళ్లినంత మాత్రాన ఎలాంటి నష్టం లేదని, ప్రజలంతా బీఆర్ఎస్ వెంటే ఉన్నారని స్పష్టం చేశారు. వరంగల్ నుంచి బీఆర్ఎస్ తరపున బరిలోకి దిగిన డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ అభ్యర్థిత్వంపై ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని తెలిపారు. అందరి ఏకాభిప్రాయంతో అభ్యర్థి ఎంపిక జరిగిందని గుర్తు చేశారు. 2001 నుంచి కేసీఆర్‌తో కలిసి నడిచిన సుధీర్ కుమార్ గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. చైతన్యానికి ప్రతీకైన వరంగల్ ప్రజలు బీఆర్ఎస్‌ను గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. ఇక పెద్దపల్లిలో కూడా గులాబీ గెలుపు ఖాయమై పోయిందని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ ప్రస్థానంతో పాటు సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో మచ్చలేని నాయకుడిగా బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కొప్పుల ఈశ్వర్ లాంటి ఉద్యమ గొంతుకను ఎన్నుకుంటేనే పార్లమెంట్లో తెలంగాణ వాణిని బలంగా వినిపించగలుగుతారని పేర్కొన్నారు. అన్నదాతల నుంచి మొదలుకొని ఆటో డ్రైవర్ల దాకా ప్రజలంతా కాంగ్రెస్ పార్టీపై ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో తప్పకుండా ప్రజలు బుద్ధి చెప్తారని వెల్లడించారు. నాయకుల వలసల వల్ల పార్టీకి ఎలాంటి నష్టం లేదని, తెలంగాణ సమాజం బీఆర్ఎస్‌తోనే ఉందన్నారు. ఇటు రాష్ట్రంలో, అటు దేశంలో చెప్పుకోవడానికి బీజేపీకి ఎజెండానే లేదని, అందుకే మతపరమైన భావోద్వేగాలను రెచ్చగొట్టి గట్టెక్కాలని చూస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికల సందర్భంగా అసలైన సమస్యలు చర్చకు రాకుండా ప్రజల దృష్టిని మరల్చే ఇలాంటి కుట్రలను క్షేత్రస్థాయిలో తిప్పికొట్టాలని సూచించారు. ప్రతి కార్యకర్త తానే అభ్యర్థిగా భావించి బీఆర్ఎస్ గెలుపు కోసం కదం తొక్కాలని కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు సమిష్టిగా పనిచేస్తామని, నాయకత్వం అప్పగించిన బాధ్యతను నెరవేరుస్తామని నేతలంతా వాగ్దానం చేశారు.

## తీర్పులను అనుకూలం కోసం కోర్టులపై

# తీవ్ర ఒత్తిడి చేస్తున్నారు

మొదటిపేజీ తరువాయి

ప్రశంసించడం, అలా లేని వాటిని తీవ్రంగా విమర్శించడం, న్యాయ సమీక్ష సారాంశాన్ని దెబ్బతీస్తుందని పేర్కొన్నారు. అవినీతి కేసుల్లో అధికార ఎన్డీయే, విపక్షాల మధ్య వాగ్యుద్ధం తీవ్రమవుతున్న నేపథ్యంలో మాజీ న్యాయమూర్తులు ఈ లేఖ రాయడం గమనార్హం. న్యాయపరమైన ఫలితాలను, తీర్పులను తమకు అనుకూలంగా మలచుకునేందుకు ఆయా వర్గాలు అనుసరిస్తున్న వ్యూహాలు తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్న మాజీ న్యాయమూర్తులు, అనవసర ఒత్తిళ్లనుంచి న్యాయవ్యవస్థ స్వతంత్రతను రక్షించాలని సీజేఐను కోరారు. అస్థిర రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా ప్రజాస్వామ్యానికి న్యాయవ్యవస్థను మూలస్తంభంగా నిలపడం అత్యవసరమని వివరించారు. న్యాయవ్యవస్థను బెదిరించడం, భయపెట్టడం వంటి విషయాలపై ప్రధానమంత్రి కావాలనే చేస్తున్న ప్రచారంలో 21 మంది మాజీ న్యాయమూర్తులు సీజేఐకి రాసిన లేఖ భాగమని కాంగ్రెస్ ఆరోపించింది. స్వతంత్ర న్యాయవ్యవస్థకు బీజేపీ నుంచి పెద్ద ముప్పు ఉందని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఆరోపించారు. ఇటీవల ఎన్నికల బాండ్లను పెద్ద కుంభకోణంగా వర్ణించిన సుప్రీంకోర్టే వారి టార్గెట్ అని విమర్శించారు.

# మంచి వర్షాలు కురుస్తాయ్

మొదటిపేజీ తరువాయి

నమోదు కావచ్చని తెలిపింది. వచ్చే సీజన్‌లో LPA 87 సెంటీమీటర్లగా అంచనా వేసింది. లానినా పరిస్థితులు వర్షాలకు అనుకూలంగా ఉండడం వల్ల ఆగస్టు సెప్టెంబరు నాటికి ఎక్కువ వర్షపాతం నమోదు కావచ్చని వెల్లడించింది.

## 'భారత్లో 9 సార్లు సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం!'

వాయవ్య, తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాలు మినహా దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. 1951 నుంచి 2023 వరకు ఎల్ నినో తర్వాత లానినా వచ్చిన సందర్భాల్లో భారత్లో 9 సార్లు సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదైందని ఐఎండీ తెలిపింది.

## మంచి వర్షా లు కురుస్తాయ్!

జూన్ నాటికి ఎల్‌నినో బలహీనపడనుందని భారత వాతావరణ శాఖ చీఫ్ మృత్యుంజయ్ మహాపాత్ర వెల్లడించారు. మే నెల నాటికి ఎల్‌నినో మరింత బలహీనపడి, జూన్ నాటికి పూర్తిగా తగ్గి తటస్థ పరిస్థితులు ఏర్పడతాయని పేర్కొన్నారు. జులై నెలాఖరు నాటికి లానినా పరిస్థితులు ఏర్పడనున్నందున మంచి వర్షాలు కురుస్తాయని ఆయన తెలిపారు. ఇండియన్ ఓషన్ డైపోల్ పరిస్థితులు, ఉత్తరార్ధగోళంలో తగ్గిన మంచు విస్తృతి వల్ల ఈసారి నైరుతి రుతుపవనాలకు అనుకూలంగా ఉన్నాయని వెల్లడించారు.

## స్కైమెట్ అంచనాలు

ఇటీవల, జూన్ నుంచి సెప్టెంబర్ వరకు ఈసారి దేశంలో సాధారణ వర్షపాతం నమోదు అవుతుందని ప్రైవేటు వాతావరణ సంస్థ స్కైమెట్ ఇటీవల అంచనా వేసింది. నాలుగు నెలల సుదీర్ఘ కాలానికి దీర్ఘ కాల సగటు 868.6 మిల్లీమీటర్లలో 102 శాతం వర్షపాతం నమోదు అవుతుందని చెప్పింది. మధ్య, పశ్చిమ ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఉత్తర, దక్షిణ ప్రాంతాల్లో సాధారణ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈశాన్య భారతం, తూర్పు ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షాలు పడతాయని అంచనా వేసింది.

# పీఎస్‌లో జడ్పీటీసీ భర్త డ్యాన్స్

మొదటిపేజీ తరువాయి

డాన్స్ చేయడానికి వెళ్లాడంటూ పలువురు విమర్శించారు. కేసులతో హడావుడిగా ఉండే పోలీస్ స్టేషన్ డ్యాన్స్ క్లబ్గా మారిందంటూ నెటిజన్లు సైతం కామెంట్లు చేశారు. ఈ వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయంశంగా మారడంతో దీనిపై జడ్పీటీసీ భర్త శ్రీనివాస్ మాట్లాడారు. ఆరోగ్యకరంగా ఉండానికి మార్నింగ్ వాక్లో భాగంగా అనారోగ్య సమస్యలు పరిష్కారం, ఒత్తిడి వాతావరణం, శారీరక శ్రమ, ప్రశాంతంగా ఉండాలని తెలియజేయడానికే పోలీస్ స్టేషన్లో డ్యాన్స్ చేసినట్లు జడ్పీటీసీ భర్త శ్రీనివాస్ తెలిపారు. పోలీస్ సిబ్బందిని ఉత్తేజ పరచడానికి, ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో డ్యాన్స్ చేశానని వివరించారు. కొంత మంది వక్రీకరించి దురుద్దేశంతో ఇలా ప్రచారం చేస్తున్నట్లు చెప్పారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారడంతో స్థానిక జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే చర్యలు తీసుకున్నారు. మహాదేవపూర్ ఎస్సై కె.ప్రసాద్ను వీఆర్కు అటాచ్డ్ చేశారు. స్టేషన్ ఇన్చార్జిగా ఉండి, విధుల నిర్వహణలో అలసత్వం, నిర్లక్ష్యంగా వ్యవహరించారని హెడ్ కానిస్టేబుల్ సోయం శ్రీనివాస్ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజలలో పోలీస్ శాఖ ప్రతిష్ఠను పెంచే విధంగా పనితీరు ఉండాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎస్పీ కిరణ్ ఖరే ఒక ప్రకటనలో తెలిపారు.

# నేనెందుకు రాజ్యాంగం మారుస్తా

- మీ మేలు కోసమే నిర్ణయాలు తీసుకుంటా
- విపక్షాల ఆరోపణలు నమ్మకండి
- నేను అనుభవాన్ని నమ్ముతా
- నల్లధనాన్ని అరికట్టేందుకే ఎలక్ట్రోరల్ బాండ్లు తెచ్చా
- ఈ పథకం వల్ల బీజేపీకి ఎక్కువ లాభం అనడం అబద్ధం
- ప్రధాని నరేంద్రమోడీ కీలక వ్యాఖ్యలు

విశాలభారతి,నేషనల్ బ్యూరో:



తానెందుకు రాజ్యాంగం మారుస్తానంటూ ప్రధాని మోడీ ప్రశ్నించారు. తాను కేవలం ప్రజల కోసమే నిర్ణయాలు తీసుకుంటానని చెప్పారు. ఎలక్టోరల్ బాండ్ల విధానం రద్దుపై స్పందించిన ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ పథకం ద్వారా రాజకీయ పార్టీల నగదు లావాదేవీలకు స్పష్టమైన మార్గం ఏర్పడిందన్నారు. దీనిపై నిజాయతీగా ఆలోచిస్తే.. వీటి రద్దుపై ప్రతిఒక్కరూ బాధ పడతారన్నారు. జాతీయ మీడియా సంస్థ ఏఎన్ఐకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సమయంలో అన్ని పార్టీలు నగదు ఖర్చు చేస్తాయన్న మోడీ.. నల్లధనాన్ని అరికట్టేందుకు తన మనసుకు వచ్చిన స్వచ్ఛమైన ఆలోచనే ఎలక్టోరల్ బాండ్లు అని అన్నారు. నల్లధనం నిర్మూలన లక్ష్యాన్ని చేరుకునేందుకు ఇదే సరైన మార్గం అని తాను ఎన్నడూ చెప్పలేదని ప్రధాని తెలిపారు. ఈ పథకం కారణంగా బీజేపీకే ఎక్కువ ప్రయోజనం చేకూరిందని ప్రతిపక్షాలు ఆరోపించడంపై ఆయన ధ్వజమెత్తారు. బాండ్ల అంశంపై అసత్య ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు.

## ఎవరూ భయపడకండి

2047 వరకు దేశ భవిష్యత్‌పై తాను వేసుకున్న ప్రణాళికను ప్రధాని ఈసందర్భంగా పంచుకున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తే.. మోడీ సర్కారు రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తారని ప్రతిపక్షాలు ఆరోపించడాన్ని ఖండించారు. ''దేశ భవిష్యత్తుపై నా వద్ద స్పష్టమైన ప్రణాళికలున్నాయి. రాజ్యాంగం మార్పుపై వస్తున్న వదంతులను నమ్మి భయపడకండి. నా దేశ సంపూర్ణ అభివృద్ధి కోసం నిర్ణయాలు తీసుకుంటా'' అని వ్యాఖ్యానించారు. పెట్టుబడి ఎవరిదైనా.. తయారీలో భారతీయులే: 'టెస్లా' ఎంట్రీపై మోడీ కీలక వ్యాఖ్యలు

## ఇది ట్రైలర్ మాత్రమే..

''కొన్ని ప్రభుత్వాలు తాము ప్రతీది చేశామని చెప్పుకుంటాయి. కానీ నేను అన్నీ చేశానని చెప్పను. దేశ అవసరాలు చాలా ఉన్నాయి. కాబట్టి, చేయాల్సినవి చాలా ఉన్నాయి. ప్రతీ కుటుంబం కలలను నెరవేర్చాలి. అందుకే ఇప్పటివరకు మేము చేసింది ట్రైలర్ మాత్రమే'' అని అన్నారు.

## అందుకే ముందస్తు ప్రణాళిక

''గతంలో గుజరాత్‌కు సీఎంగా చాలాకాలం బాధ్యత వహించా. అందుకే నేను అనుభవాన్ని నమ్ముతా. దేశంలో ఎప్పుడూ ఎన్నికలు జరుగుతూనే ఉంటాయి. ఆ సమయంలో 3040 మంది సీనియర్ అధికారులు ఎన్నికల విధులకు వెళ్లేవారు. అప్పుడు ప్రభుత్వాన్ని ఎలా నడుపుతానో అనే ఆందోళన ఉండేది. అప్పుడు అనిపించింది. నాకు ఎన్నికలు వస్తే ఆ సమయాన్ని కాలక్షేపంగా తీసుకోవద్దని. అందుకే తదుపరి ప్రభుత్వం కోసం కార్యాచరణను రూపొందించాలని ముందస్తుగా నే అధికారులకు చెబుతుండేది. ఇలా అప్పట్లోనూ 100 రోజుల ప్రణాళిక సిద్ధం చేసుకునేవాడిని'' అని తెలిపారు.

## కాంగ్రెస్... రైతులను

# మోసం చేసింది



విశాలభారతి,స్టేట్ బ్యూరో:

అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇస్తామని చెప్పి ఇచ్చిన హామీలు అమలుచేయకుండా ప్రజలను వెన్నుపోటు పొడవడమే ఇందిరమ్మ రాజ్యమా అని కాంగ్రెస్ పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్.. రైతులను మోసం చేసిందని, వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చాల్సిందే అనే డిమాండ్ తో నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం కిషన్ రెడ్డి రైతు దీక్ష చేపట్టారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుకు తమ వద్ద ఎలాంటి కార్యాచరణ ఉందో చెప్పాలని రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. రైతులను మోసం చేయడమే తప్ప హామీలను అమలు చేయలేరని ఫైరయ్యారు. గత ప్రభుత్వంలో గిరిజన, దళిత, మైనార్టీ వర్గాలకు వెన్నుపోటు పొడిచారని ఆయన పేర్కొన్నారు. నేడు అదే తరహాలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. మార్పు అంటే కేసీఆర్ కుటుంబం పోయి.. సోనియమ్మ కుటుంబం వచ్చింది తప్పితే.. తెలంగాణలో మాత్రం ఎటువంటి మార్పు రాలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఒక వసూళ్ల రాజ్యం పోయి.. ఇంకో వసూలు రాజ్యం వచ్చిందని కిషన్ రెడ్డి ఆరోపణలు చేశారు. రైతులకు కొత్త రుణాలు పుట్టడం లేదని, కాంగ్రెస్ మాటలు విని రైతులు నట్టేట మునిగారని ఆయన పేర్కొన్నారు. రైతుల నుంచి ధాన్యం సేకరించడానికి తెలంగాణ ప్రభుత్వానికి శ్రద్ధ లేదని, కానీ వసూళ్లు చేసి ఢిల్లీకి పంపడానికి మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటోందని ధ్వజమెత్తారు. ఎకరానికి రూ.15 వేల రైతు బంధు, రైతుకూలీకి రూ.12 వేల ఆర్థికసాయం ఏమైందని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో చివరి ధాన్యం గింజ వరకు కొనేందుకు సిద్ధంగా ఉన్నా.. రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తోందని ఆయన విమర్శలు చేశారు. కేంద్ర ప్రభుత్వం రూ.2200కు ధాన్యం కొనుగోలు చేస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామని చెప్పిన రూ.500 రూపాయల బోనస్ ఏమైందని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. ఇదిలా ఉండగా రైతు దీక్ష ముగింపు సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లో.. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై నేతలను ప్రశ్నించాలన్నారు. రైతులు ఆత్మహత్యలు చేసుకోవద్దని కిషన్ రెడ్డి కోరారు. రైతులకు ఇబ్బంది ఉంటే రాష్ట్ర పార్టీ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని కిషన్ రెడ్డి సూచించారు. ఇచ్చిన హామీల అమలుపై కాంగ్రెస్ నేతలను నిలదీయాలన్నారు. కిసాన్ సమ్మాన్ నిధులు జమకావడంలో ఏమైనా పొరపాట్లు జరిగితే తమ దృష్టికి తీసుకురావాలని కిషన్ రెడ్డి స్పష్టంచేశారు. తెలంగాణ రైతుల ఇబ్బందులు, పరిష్కారానికి 9904119119 నంబర్ ను అందుబాటులో ఉంచుతున్నట్లు ఆయన తెలిపారు.

## హామీలిచ్చి మాట తప్పడం కాంగ్రెస్ కు అలవాటే

### బీజేపీ పార్లమెంట్ ఎన్నికల ఇన్ చార్జీ అభయ్ పాటిల్

కాంగ్రెస్ నేతల మాటలు నమ్మి రైతులు ఇప్పడు కన్నీరు పెడుతున్నారని తెలంగాణ బీజేపీ పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జీ అభయ్ పాటిల్ అన్నారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన రైతు దీక్షలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల ముందు హామీలు ఇచ్చి.. తరువాత మాట తప్పడం కాంగ్రెస్ కు అలవాటేనని ఆయన విమర్శలు చేశారు. కాంగ్రెస్ మాటలు నమ్మి రైతులు కన్నీరు పెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. రైతుల పక్షాన బీజేపీ ప్రశ్నిస్తోందని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలు ఏమయ్యాయో రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇవ్వడానికి రేవంత్ రెడ్డి దగ్గర డబ్బులు లేవని, అదే ఎన్నికల కోసం ఢిల్లీ కాంగ్రెస్ కి ఇవ్వడానికి మాత్రం డబ్బులు ఎలా వచ్చాయని అభయ్ పాటిల్ ప్రశ్నించారు.

# దొరికిపోయినందుకే మోడీ విమర్శలు

మొదటిపేజీ తరువాయి

పట్టుబడినందుకే ఇంటర్వ్యూలు.. ప్రధాని పై రాహుల్ ఘాటు వ్యాఖ్యలు.. లోక్ సభ ఎన్నికలు 2024 కు ముందు దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన ఎలక్టోరల్ బాండ్ల విషయంలో కాంగ్రెస్ ముఖ్యనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీపై విమర్శనాస్త్రాలు సంధించారు. ఎలక్టోరల్ బాండ్ల విషయంలో పట్టుబడినందుకే ప్రధాని ఇంటర్వ్యూలు ఇస్తున్నారని రాహుల్ గాంధీ ఆక్షేపించారు. ఎలక్టోరల్ బాండ్‌లలో పేరు, తేదీ తప్పనిసరిగా ఉంటాయని, వాటి ఆధారంగా ఎప్పుడు బాండ్ ఇచ్చారో తెలుసుకోవచ్చని అన్నారు. ముందుగా దర్యాప్తు సంస్థలు చర్యలు తీసుకున్నాక నేతలు డబ్బులు సంపాదిస్తారని విమర్శించారు. ఆ తర్వాత చర్యలు ఆగిపోతాయని వెల్లడించారు. ఎన్నికల్లో నల్లధనం వినియోగంపై చాలా కాలంగా చర్చ జరుగుతోందని ఎన్నికల్లో ఖర్చును ఎవరూ కాదనలేరని ప్రధాని నరేంద్ర మోదీ ఓ ఇంటర్వ్యూలో అన్నారు. అన్ని పార్టీలు ఎన్నికల విరాళాలు తీసుకుంటాయని చెప్పారు. నల్లధనాన్ని వెలికి తీసే ప్రయత్నంలో భాగంగా ఎలక్టోరల్ బాండ్ల విధానం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. బ్లాక్ మనీని నిర్మూలించేందుకు పెద్ద నోట్లను నిషేధించామని ప్రధాని మోదీ తెలిపారు. ఎన్నికల విరాళాలకు సుప్రీంకోర్టు రూ.20వేలు పరిమితి విధించిందని గుర్తు చేశారు. లోక్‌సభ ఎన్నికల ముంగిట సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఎలక్టోరల్ బాండ్లను రాజ్యాంగ వ్యతిరేకమని పేర్కొంటూ ఆ పథకాన్ని కొట్టివేసింది. రాజ్యాంగం కల్పించిన భావవ్యక్తీకరణ స్వేచ్ఛకు, సమాచార హక్కు చట్టానికి ఎలక్టోరల్ బాండ్లు వ్యతిరేకమని పేర్కొంది. ఈ పథకం కింద ఇప్పటి వరకూ బాండ్లను కొనుగోలు చేసిన వారి పేర్లు, ఆ బాండ్ల విలువ, వాటిని స్వీకరించిన వారి వివరాలను వెల్లడించాలని స్పష్టం చేసింది.



# కవితకు మళ్లీ షాక్

- ఈ నెల 23 వరకు జ్యుడీషియల్ కస్టడీ
- 14 రోజులు అడిగిన సీబీఐ
- 9 రోజులు ఇచ్చిన న్యాయస్థానం
- కోర్టు ఆవరణలో మీడియాతో మాట్లాడొద్దు
- కవితకు న్యాయమూర్తి స్ట్రాంగ్ వార్నింగ్
- ఇది బీజేపీ కస్టడీ..
- సీబీఐ వాళ్లు అడిగిందే అడుగుతున్నారు, కవిత



**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

ఢిల్లీ లిక్కర్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు షాక్ తగిలింది. రౌస్ అవెన్యూ కోర్టు ఆమెకు ఈ నెల 23 వరకూ జ్యుడీషియల్ కస్టడీ విధించింది. ఆమెకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించాలని సీబీఐ కోరగా.. 9 రోజుల కస్టడీకి న్యాయస్థానం అనుమతించింది. లిక్కర్ కేసులో మనీ లాండరింగ్ కు సంబంధించి ఈడీ కేసులో తీహార్ జైలులో ఉన్న ఆమెను సీబీఐ అరెస్ట్ చేసింది. అనంతరం కోర్టులో హాజరు పరచగా 3 రోజుల సీబీఐ కస్టడీకి అప్పగించింది. ఈ క్రమంలో కవితను సీబీఐ ప్రశ్నించిన అనంతరం గడువు ముగియడంతో సోమవారం కోర్టులో హాజరు పరిచారు. దీంతో జ్యుడీషియల్ కస్టడీ విధించింది. అధికారులు ఆమెను తీహార్ జైలుకు తరలించనున్నారు. 3 రోజుల కస్టడీ ముగిసిన అనంతరం సోమవారం కవితను సీబీఐ అధికారులు న్యాయమూర్తి కావేరి బవేజా ముందు ప్రవేశపెట్టారు. ఈ సమయంలో సీబీఐ తన వాదనలను వినిపించింది. 'సాక్ష్యాలను కవిత ముందు పెట్టి విచారించాం. ఆమెకు విచారణకు సహకరించడం లేదు. శరత్ చంద్రారెడ్డి నుంచి తీసుకున్న రూ. 14 కోట్ల వ్యవహారంపై కవితను ప్రశ్నించాం. ఉద్దేశ పూర్వకంగా తప్పుదోవ పట్టించేలా కవిత సమాధానాలు చెప్పారు. మాగుంట శ్రీనివాసులు రెడ్డి, గోరంట్ల బుచ్చిబాబు, శరత్ చంద్రారెడ్డి, విజయ్ నాయర్ తో జరిగిన సమావేశాలపై ప్రశ్నించాం. ఆమె విచారణను, సాక్షులను ప్రభావితం చేయగలిగిన పలుకుబడి కలిగిన వ్యక్తి. కేసుకు సంబంధించిన ఆధారాలు ధ్వంసం చేయడంతో పాటు, చెరిపేసే అవకాశం ఉంది. కేసుకు సంబంధించి డిజిటల్ పరికరాలను, డాక్యుమెంట్లను పరిశీలించాల్సి ఉంది. ఈ క్రమంలో ఆమెను విచారించేందుకు మరింత సమయం కావాలి.' అని కోర్టును కోరింది. అందుకోసం మరో 14 రోజులు కస్టడీ పొడిగించాలని సీబీఐ కోరగా.. 9 రోజుల కస్టడీకి అనుమతించింది. దీంతో కోర్టు ఈ నెల 23 వరకూ కస్టడీ పొడిగించింది. మరోవైపు, కోర్టు నుంచి బయటకు వస్తున్న సమయంలో కవిత సీబీఐపై ఆరోపణలు చేశారు. ఇది సీబీఐ కస్టడీ కాదని, బీజేపీ కస్టడీ అని విమర్శించారు. 'సీబీఐ అధికారులు రెండేళ్ల నుంచి అడిగిందే అడుగుతున్నారు. బయట బీజేపీ వాళ్లు మాట్లాడేదే.. లోపల సీబీఐ వాళ్లు అడుగుతున్నారు. ఇందులో కొత్తది ఏమీ లేదు.' అని అసహనం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కవితపై న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టు ప్రాంగణంలో మీడియాతో మాట్లాడడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. మరోసారి అలా మాట్లాడవద్దంటూ హెచ్చరించారు. జర్నలిస్టులు ప్రశ్నలు అడిగినా ఎలా మాట్లాడుతారంటూ అసహనం వ్యక్తం చేశారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఏపూరి సోమన్న

### కోమటిరెడ్డి రాజగోపాల్ సమక్షంలో చేరిక

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ప్రజా గాయకుడు ఏపూరి సోమన్న కాంగ్రెస్ లో చేరారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన హస్తం కండువా కప్పుకున్నారు. నల్లగొండ జిల్లా తుంగతుర్తి నియోజకవర్గానికి చెందిన ఏపూరి సోమన్న అటు రాజకీయాల్లో.. ఇటు సాంస్కృతిక కళా రంగాల్లో తనకంటూ ప్రత్యేక ముద్రను వేసుకున్నారు. రాజకీయాల్లో వైఎస్ఆర్టీపీ నేత షర్మిలకు రైట్ హ్యాండ్ గా వ్యవహరించారు. అంతకుముందు సీఎం రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడి బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయనతోనూ కొంతకాలం ప్రయాణించారు. తెలంగాణ ఉద్యమంలో గళగర్జన చేసిన కళాకారుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ లో చేరారు. ఆ ఎన్నికల్లో ఆ పార్టీ గెలుపు కోసం కృషి చేశారు. ప్రచార సభల్లో ఆడి పాడారు. అయితే.. బీఆర్ఎస్ ఓటమి పాలవడంతో సోమన్న మళ్లీ కాంగ్రెస్ లో చేరుతారన్న ప్రచారం సాగింది. అయితే.. ఇటీవల జరిగిన బీఆర్ఎస్ మీటింగ్ లలో సోమన్న కనిపించడంతో ఆ ప్రచారానికి కాస్త బ్రేక్ పడింది. కానీ.. అనూహ్యంగా సోమవారం బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పి హస్తం గూటికి చేరిపోయారు సోమన్న. అయితే.. సోమన్న బీఆర్ఎస్ నుంచి వరంగల్ ఎంపీ టికెట్ ను ఆశించినట్లు తెలుస్తోంది. టికెట్ దక్కకపోవడంతోనే ఆయన ఆ పార్టీని వీడారన్న చర్చ సాగుతోంది.

## రాష్ట్రం నుంచి 30 లక్షల మెట్రిక్ టన్నుల పారాబాయిల్డ్ రైస్

### సేకరణకు ఆమోదం తెలిపిన కేంద్ర ప్రభుత్వం

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

202324 ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించి తెలంగాణ రాష్ట్రం నుంచి 30 లక్షల మెట్రిక్ టన్నుల పారాబాయిల్డ్ రైస్ ను సేకరించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈమేరకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు.. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ధన్యవాదములు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కారణంగా తెలంగాణ రైతులకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం ఆలస్యం చేయకుండా కనీస మద్దతు ధరను, రాష్ట్ర ప్రభుత్వం హామీగా ఇచ్చిన రూ.500 బోనస్ ను చెల్లించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతుల నుంచి వరిధాన్యాన్ని వెంటనే సేకరించాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. రైతులకు లబ్ధి చేకూరేందుకు వీలున్న అన్ని మార్గాల్లో కేంద్ర ప్రభుత్వం తనవంతు కృషిచేస్తోందని కిషన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.



## రెండు, మూడు రోజుల్లో కంటోన్మెంట్ అభ్యర్థి ప్రకటన

### మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్

**విశాలభారతి, హైదరాబాద్:**

రెండు మూడు రోజుల్లో కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిని ప్రకటిస్తామని మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ కు ఉత్తరాదిలో గెలిచే పరిస్థితి ఉంటే రాహూల్ గాంధీ అక్కడ వదిలిపెట్టి దక్షిణాది నుంచి ఎందుకుపోటీ చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. నార్త్ లో కాంగ్రెస్ తుడిచిపెట్టుకు పోయిందని ఈటల విమర్శలు చేశారు. సౌత్ లో కాంగ్రెస్.. బీజేపీపై అసత్య ప్రచారాలు చేస్తోందని మండిపడ్డారు. కేసీఆర్ కల్చర్ ను రేవంత్ కొనసాగిస్తున్నారని ఈటల విరుచుకుపడ్డారు. ఇతర పార్టీల నాయకులను ప్రలోభపెట్టి కాంగ్రెస్ లో చేర్చుకుంటున్నారని ఫైరయ్యారు. నేతలపై ప్రెజర్ పెట్టి కాంగ్రెస్ లోకి చేర్చుకుంటున్నారని రాజేందర్ విమర్శించారు. కేసీఆర్ లా ఫక్తు రాజకీయాల గురించి ఆలోచిస్తూ.. రేవంత్ రెడ్డి ప్రజలను గాలికి వదిలేస్తున్నారని ఈటల పేర్కొన్నారు. ప్రధాని మోదీ హవా కొనసాగుతోందని ఆయన వెల్లడించారు. నాయకులను చేర్చుకున్నంత మాత్రాన కేడర్ ను దెబ్బతీయలేరని, కొంత మంది లీడర్లు వెళ్లినంత మాత్రాన తమకు ఎటువంటి ఫరక్ లేదన్నారు. రేవంత్ గత గుణపాఠాలు చూసుకుని నడవాలని ఈటల సూచించారు.

## పట్టణంలో అన్ని వార్డుల అభివృద్ధికి కృషి



### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్లగొండ, విశాలభారతి:**

పట్టణంలోని అన్ని వార్డుల అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం నల్గొండ పట్టణంలోని 25వ వార్డు అసత్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నివాసంలో జరిగిన ఫంక్షన్ కు మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆ కాలనీకి చెందిన ప్రజలు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు పూర్తయిన వెంటనే నల్గొండ పట్టణంలో మిగిలిపోయిన కాలనీలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి చేసి అన్ని కాలనీలకు సిసి రోడ్లు వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా స్థలం ఉండి ఇల్లు లేని వారందరికీ రూ 5 లక్షలతో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం అన్ని విధాలుగా కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలు ఏ సమస్యలు ఉన్న మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. మంత్రి వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఎస్సీ వర్గీకరణ పై సీఎం రేవంత్ వ్యాఖ్యలు హాస్యాస్పదం

### మంద కృష్ణ మాదిగ

**కంటోన్మెంట్, విశాలభారతి:**

ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ కట్టుబడి ఉందంటూ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు హాస్యాస్పదమని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మండిపడ్డారు.సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజికవర్గంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న ఆయన కాంగ్రెస్ వర్గీకరణకు చేస్తామని చెప్పడం ఎలా సాధ్యం చేస్తారో వివరించాలని డిమాండ్ చేశారు.మాల సామాజిక వర్గానికి చెందిన ఖర్గే కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులుగా పనిచేస్తున్నారని ఆయన వర్గీకరణకు వ్యతిరేకంగా కర్ణాకటలో పోరాటం చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ 5 ఎంపీ స్థానాలు గెలువడం కష్టం. జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ఐదు స్థానాలు గెలువడం కష్టమేనని ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ జోస్యం చెప్పారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితిలో కాంగ్రెస్ కు ఎదురుగాలి వీస్తుందని, ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందన్నారు.రిజర్వేషన్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ మాలలకు దోచి పెట్టిందని ఆరోపించారు. జనరల్ స్థానాల్లో రెడ్డీలకు పెద్దపీఠ వేయడంతో తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. 15 స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నేతలు మిగతా



రెండు స్థానాలు ఏవో వెల్లడించాలని డిమాండ్ చేశారు. కంటోన్మెంట్ లో మాదిగలకు టిక్కెట్ ఎందుకు ఇవ్వలేదు కంటోన్మెంట్ నియోజికవర్గంలో మాదిగలు మెజార్టీ సంఖ్యలో ఉన్నారని, అటువంటి వారికి బీఆర్ఎస్,కాంగ్రెస్ లు ఎందుకు టిక్కెట్ ఇవ్వలేదని ప్రశ్నించారు. ఇక బీజేపీ మాదిగలకు టిక్కెట్ ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ బీఆర్ఎస్ లు మాదిగలకు టిక్కెట్ ఇవ్వకుండా అవమానించారని స్పష్టం చేశారు.మాదిగలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి రాబోయో కాలంలో రాజకీయ మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మాదిగలకు ఎంపీలుగా పోటీ చేసే అవకాశం కల్పించకుండా మోసం చేశారని, గోబ్యాక్ పేరిట ఉద్యమాన్నిఉదృతం చేస్తామని హెచ్చరించారు. కంటోన్మెంట్ ఉపఎన్నిక్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు శ్రీ గణేష్ అర్వ మాల కాగా,సాయన్న కూతురు నివేదిత స్థానిక మాల అని స్పష్టం చేశారు. కానీసం బీజేపీ అయినా స్థానిక మాదిగకు అవకాశం కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో MRPS తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ MRPS,MSP హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు TV నర్సింహా మాదిగ,MSP హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డప్పు మల్లికార్జున మాదిగ,MSP హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి అజిత్ వాల్మీకి, MSP జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్రి సతీష్ మాదిగ, MRPS తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ,MSF తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కంపల్లి శ్రీకాంత్ మాదిగ,MRPS కంటోన్మెంట్ నాయకులు మంద మధుకర్ మాదిగ ,MRPS కంటోన్మెంట్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్ల రద్దుకు కుట్ర

- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థుల గెలుపుకై ఎంఎన్ఎస్, ఓయు జాక్ బస్సు యాత్ర
- ఓట్ ఫర్ కాంగ్రెస్ సేవ్ డెమోక్రసీ, సేవ్ కాన్స్టిట్యూషన్
- బీజేపీ ప్రజాస్వామ్య విధ్వంసాన్ని అడ్డుకుందాం బీఆర్ఎస్ అవినీతిని ఎండగడదాం
- ఎంఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి నగేష్ పిలుపు




బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే దేశంలో అంతర్యుద్ధం జరుగుతుందని బిజెపి పూర్తి మెజారిటీ సాధించి రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్ల రద్దుకు కుట్ర చేస్తుందని ఈ నేపథ్యంలో భారత ప్రజాస్వామ్య ను కాపాడుకోవాలంటే కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులను గెలిపించుకొని దేశంలో ప్రజాస్వామ్య పరిపాలనకై ఈ దేశ ప్రతి పౌరుడు కృషి చేయాలని మాదిగ నవనిర్మాణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి నగేష్ అన్నారు. ఈనెల 22వ తారీఖున కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థుల గెలుపుకై తెలంగాణ రాష్ట్ర వ్యాప్త వ్యాప్తంగా చేపట్టనున్న బస్సు యాత్రను సంబంధించి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాదిగ నవనిర్మాణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాల్వాయి నగేష్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు జరుపుకుంటున్న ఈ తరుణంలో బిజెపి రూపంలో భారత ప్రజాస్వామ్యానికి ప్రమాదం పొంచి ఉందని బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంపై కాషాయపు నీడలు కమ్ముకుంటున్నాయని రాజ్యాంగం చాటుతున్న లౌకికత్వం సామాజిక న్యాయం సమాఖ్య వ్యవస్థ ఆర్థిక సౌలమ్మన అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి అంతం చేయాలని చూస్తుందని అన్నారు. దేశంలో ఉన్న ఆర్థిక సంపదను అంబానీలకు అధానీలకు అప్పజెప్పి దేశాన్ని లూటీ చేసిన ఘనత నరేంద్ర మోడీ దని స్విస్ బ్యాంకుల్లో ఉన్న నల్లధనాన్ని వెనక్కి తీసుకువచ్చి ప్రతి మనిషి ఖాతాలో పది లక్షల రూపాయలు వేస్తామని చెప్పి నమ్మబలికి ఇప్పుడు ప్రతి భారత పౌరుడి ఒక్కరికి రెండు లక్షల రూపాయల అప్పు మిగిల్చినటువంటి ఘనత నరేంద్ర మోడీది అని అన్నారు.బిజెపి 10 ఏళ్ల అధికారంలో ఉండి ఎస్సీ వర్గీకరణ చేయకుండా ఇప్పుడు తన రాజకీయ ప్రయోజన కోసం మాత్రమే వర్గీకరణ ఎజెండా ముందు పెట్టి మాదిగల అందరిని మోసం చేయాలని మరొకసారి పన్నాగం పండుతున్నారు కాబట్టి తెలంగాణ రాష్ట్ర మాదిగలు బిజెపి ,మోడీ, కుటిల రాజకీయాలను తెలుసుకొని కాంగ్రెస్ కి ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ని ప్రజలు నమ్మారని కాబట్టే ఈరోజు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని పార్లమెంటు ఎలక్షన్స్ లో కూడా 17 స్థానాలకు 17 స్థానాలు గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్ర చేసి ప్రజలను చైతన్యం చేస్తామని ఇండియా కూటమి అధికారం వచ్చేలా ప్రజలు దీవించాలని దీవిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో టీ జాక్ శివ, లెనిన్ రాజు, పిడీఎస్ యు ఉదయ్, ఎఐ ఎస్ ఎఫ్ స్వాతి, ఎన్ ఎస్ యు ఐ వికాస్ యాదవ్, స్వాతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## అరవింద్ కేజ్రీవాల్ లభించని ఊరట

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

- ఏప్రిల్ 23 వరకు జ్యుడీషియల్ కస్టడీ
- కేజ్రీవాల్‌ను కరుడుగట్టిన నేరస్థుడిలా చూస్తున్నారు
- పంజాబ్ సీఎం భగవంత్ మాన్

మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్కు ఊరట లభించలేదు. ఏప్రిల్ 23 వరకు జ్యుడీషియల్ కస్టడీని పొడిగిస్తూ ఢిల్లీ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో కేజ్రీవాల్ మరికొన్ని రోజులు జైలులోనే ఉండనున్నారు. మరోవైపు కేజ్రీవాల్ అరెస్ట్పై వివరణ ఇవ్వలంటూ ఈడీకి నోటీసులను సుప్రీం కోర్టు జారీచేసింది. ఢిల్లీ మద్యం కేసులో కేజ్రీవాల్కు ప్రత్యేక న్యాయస్థానం విధించిన 15 రోజుల జ్యుడీషియల్ కస్టడీ సోమవారం ముగియాల్సి ఉంది. దీంతో ప్రస్తుతం తీహాడ్ జైల్లో ఉన్న కేజ్రీవాల్ను ఢిల్లీ కోర్టులోని సీబీఐ, ఈడీ ప్రత్యేక జడ్జి కావేరి బవేజా ముందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరుపరిచారు. విచారణ కీలక దశలో ఉందని, మరో 14 రోజులు కస్టడీని పొడిగించాలని ఈడీ కోరింది. ఫలితంగా జ్యుడీషియల్ కస్టడీ పొడిగిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

### కేజ్రీవాల్ అరెస్ట్పై ఈడీకి నోటీసులు

ఈ మనీలాండరింగ్ కేసులో ఈడీ తనను అరెస్టు చేయడాన్ని సవాల్ చేస్తూ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై తక్షణ విచారణ జరిపేందుకు సుప్రీం కోర్టు నిరాకరించింది. ఈ పిటిషన్పై జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం ఏప్రిల్ 24లోగా వివరణ ఇవ్వాలని ఈడీకి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఏప్రిల్ 29 తర్వాత చేపడతామని ధర్మాసనం పేర్కొంది.





### 'కేజ్రీవాల్‌ను కరుడుగట్టిన నేరస్థుడిలా చూస్తున్నారు'

తిహాడ్లో జైల్లో ఉన్న అరవింద్ కేజ్రీవాల్ను కరుడుగట్టిన నేరస్థుల కంటే దారుణంగా చూస్తున్నారని పంజాబ్ సీఎం భగవంత్ మాన్ ఆరోపించారు. జైల్లో ఉన్న కేజ్రీవాల్ను పంజాబ్ సీఎం భగవంత్ మాన్, ఆప్ ఎంపీ సందీప్ పాఠక్ కలిశారు. 'కరడుగట్టిన నేరగాళ్లకు కూడా అందుబాటులో ఉండే సౌకర్యాలు ఆయనకు అందకపోవడం బాధాకరం. ఆయన చేసిన తప్పేంటి? దేశంలోనే అతి పెద్ద ఉగ్రవాదుల్లో ఒకరిని మీరు పట్టుకున్నట్లుగా వ్యహరిస్తున్నారు. అసలు ప్రధాని మోదీ ఏం కావాలి? పారదర్శకతతో రాజకీయలకు శ్రీకారం చుట్టి, బీజేపీ రాజకీయాలను అంతం చేసిన కేజ్రీవాల్తో ఇలా వ్యవహరిస్తున్నారు. ఆయనను ఎలా ఉన్నారని అని నేను అడిగితే, నా గురించి మరచిపో, పంజాబ్లో పరిస్థితులు ఎలా ఉన్నాయో చెప్పమని నన్ను అడిగారు. ఎందుకంటే ఆప్ ఒక క్రమశిక్షణ గల పార్టీ. మేమంతా కలిసి కేజ్రీవాల్కు అండగా ఉన్నాం. జూన్ 4న వచ్చే ఫలితాలు తర్వాత ఆప్ అతి పెద్ద రాజకీయ శక్తిగా అవతరిస్తుంది' అని భగవంత్ మాన్ అన్నారు.



## పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జిగా బండి ప్రభాకర్

**బెల్లంపల్లి విశాల భారతి:**బెల్లంపల్లి పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారంగా, 2024 పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జిగా నియమించిన ఓబీసీ రాష్ట్ర చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ కి, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కి, చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ కి ధన్యవాదాలు తెలిపారు. బిజెపి నాయకులు రఘునాథ్, కాక కుటుంబంపై చేసిన అనుచిత వ్యాఖ్యాలను తీవ్రంగా ఖండించారు. కాక కుటుంబం అంటేనే సేవకు మారుపేరు, తండ్రి కాక వెంకటస్వామి ట్రస్ట్ పేరు మీద గడ్డం వినోద్ వివేక్ అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. అట్టడుగు స్థాయి నుంచి దేశం మెచ్చుకునే నాయకుడిగా పేరు పొందిన కాకా వెంకటస్వామి కుటుంబాన్ని విమర్శించే స్థాయి రఘునాథ్ కి లేదన్నారు. రాబోయే పెద్ద పెల్లి పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీ ని గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత, మాజీ టౌన్ ప్రెసిడెంట్ కంకటి శ్రీనివాస్, డిసిసి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తొంగల మల్లేష్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నేన్నల్ మండల్ కొమ్ము రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ గ్రాఫ్ తగ్గింది

- ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి
- ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్



**బాల్కొండ, విశాలభారతి:** పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రూపంలో ఉండదు. ఇంకో రూపంలో నూతన ప్రభుత్వం ఏర్పడుతుందని మాజీ మంత్రి,బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. భీమ్‌గల్ మున్సిపాలిటీ కేంద్రంలోని మెరిడియాన్ ఫంక్షన్ హాల్ లో భీమ్‌గల్ మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి,నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్,రాజ్యసభ సభ్యులు సురేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ గ్రాఫ్ తగ్గిందని అన్నారు.పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ గ్రాఫ్ పూర్తి స్థాయిలో తగ్గిపోతుందని తెలిపారు. ఎమ్మెల్సీగా జీవన్ రెడ్డి, ఎంపీగా అర్వింద్ ఈ ప్రాంత ప్రజల కష్టా సుఖాల్లో ఎప్పుడైనా పలు పంచుకున్నారా అని అన్నారు. బాజరెడ్డి రెడ్డి గోవర్ధన్ కు ఇక్కడి ప్రజల కష్టసుఖాలు తెలుసు. అనుభవం ఉన్న నాయకుడు ప్రజల మధ్య ఉండే నేత ఒక్కసారి ఆలోచించి ఒట్టు వేయాలని కోరారు. రాజ్యసభ సభ్యుడు సురేష్ రెడ్డి మాట్లాడుతూ ఇక్కడి ప్రజల చిరకాల కోరక మేరకు పార్లమెంట్ లో ప్రయివేట్ బిల్లు పెట్టాను.దానికి మద్దతు కావాలంటే బాజీ రెడ్డి గోవర్ధన్ లాంటి ఎంపిలు మనకు కావాలి.అందుకు బాజిరెడ్డి గోవర్ధన్ ను సంపూర్ణ మెజార్టీ తో గెలిపించాలని అన్నారు. నిజామాబాద్ ఎంపీ బాజీరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ ప్రజలు, రైతులు కేసీఆర్ ను వదులుకొని బాధపడుతున్నారని అన్నారు. ఒక్కసారి కాంగ్రెస్ కు అవకాశం ఇచ్చి చూద్దాం అని ప్రజలు అనుకుంటే ఆ నమ్మకాన్ని కాంగ్రెస్ పార్టీ నిలుపు కోలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున హాజరైన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## ఎల్లవేళలా ప్రజలకు శాంతి భద్రతలు కల్పిస్తాం

**వనపర్తి విశాల భారతి::** శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుందని బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అడిషనల్ ఎస్పి రామదాసు తేజావత్ అన్నారు. వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి ఆదేశానుసారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ రామదాసు తేజోవత్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడం జరిగినది. సోమవారం నలుమూలల నుండి మొత్తం 06 ఫిర్యాది దారులు రావడం జరిగినది. పరస్పర ఫిర్యాదులు 02, భూ తగాదా ఫిర్యాదులు 04 ఫిర్యాదులు అందాయి అన్నారు.



## కెసిఆర్ చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయండి

- కాంగ్రెస్ అబద్ధపు హామీలను నమ్మి మోసపోకండి
- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**కల్వకుర్తి, విశాల భారతి**తెలంగాణలో గత పదేళ్లలో కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలని, కాంగ్రెస్ పార్టీ చెప్పే అబద్ధపు మాటలు హామీలను నమ్మి మోసపోవద్దని బీఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు. కల్వకుర్తి పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాల మైదానం, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల మైదానంలో మార్నింగ్ వాక్ లో పాల్గొన్న ఆయన వాకర్స్ తో కలిసి మాట్లాడారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను పూర్తిగా విస్మరించి ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం కల్వకుర్తి బస్టాండ్ ఎదురుగా ఉన్న పాపయ్య హోటల్, నాగర్ కర్నూల్ రోడ్డులోని జిబిఎం ఫుడ్ కోర్టులో స్థానికులతో కలిసి చాయ్ పే చర్చలో పాల్గొన్నారు. ఆయనతోపాటు స్థానిక బీఆర్ఎస్ నాయకులు, స్వేరోస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## నన్ను ఆశీర్వదించండి..ఎప్పుడూ అందుబాటులో ఉంటా

- పార్ల మెంట్ అభ్యర్థి జీవనరెడ్డి

**సిరికొండ, విశాల భారతి:**సిరికొండ మండల కేంద్రంలోని ఎమ్ ఎన్ ఫంక్షన్ హాల్ లో సోమవారం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా నిజామాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, హాజరయ్యారు. జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి ఆరు హామీలను అమరు పరుస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే ఎంపీ ఎలక్షన్లలో కూడా కాంగ్రెస్ పార్టీకి భారీ మెజారిటీని ఇచ్చి తనను గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు. ఇది ప్రజా పాలనా అని తెలంగాణను అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. నేను ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేయడానికి ఉన్నానని, ఎప్పుడు ఏ ఆపద వచ్చినా నిర్భాటంగా నావద్దకు రావాలని ఆయన అన్నారు. అనంతరం ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల్లో 6000 మెజారిటీ ఇచ్చిన ఈ సిరికొండ మండలానికి తనకు సన్నిహిత సంబంధం ఉందని ఈ సిరికొండ మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇస్తున్నానని తెలుపుతూ, ఈ పార్లమెంటల్ ఎలక్షన్ లో కూడా జీవన్ రెడ్డి కీ భారీ మెజారిటీ ఇచ్చి ఎంపీగా గెలిపించాలని కార్యకర్తలకు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాకారం రవి వివిధ మండలాలకు చెందిన అధ్యక్షులు మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ ఆసిఫ్ ఎర్రన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తేనీటి విందులో జీవన్ రెడ్డి, భూపతి రెడ్డి

**ధర్పల్లి, విశాల భారతి :**సిరికొండ మండలంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే భూపతి రెడ్డి ధర్పల్లి మీదుగా జిల్లా కేంద్రానికి వెళ్తూ ధర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్మూర్ చిన్న బాల్ రాజ్ ఇంట్లో తేనీటి విందు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని ప్రజలు విశ్వసించి తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటు చేశారు. అలాగే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కూడా తెలంగాణలో అన్ని స్థానాలు గెలిచి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేస్తామని అన్నారు. నిజామాబాద్ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి,ఎమ్మెల్యే భూపతి రెడ్డి,తాహెర్ బిన్ హందాన్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించండి

**ఆర్మూర్, విశాల భారతి** కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డిని గెలిపించాలని సోమవారం నందిపేట్ మండలంలోని చిమ్రాజు పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామీణ ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్ళి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వినయ్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. పసుపు బోర్డు తీసుకువస్తానని మాయ మాటలు చెప్పిన ధర్మపురి అరవింద్ కు వచ్చే ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. పలువురు బి ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మంద మహిపాల్, డిసిసి వైస్ ప్రెసిడెంట్ పెంట ఇంద్రుడు, యూత్ కాంగ్రెస్ నాయకులు బైండ్ల ప్రశాంత్, చిమ్రాజు పల్లి మాజీ సర్పంచ్ తోట గణేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సర్వసభ సమావేశానికి ప్రజాప్రతినిధులు డుమ్మా

**వనపర్తి విశాల భారతి:** మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ సమావేశానికి సింహభాగం ప్రజా ప్రతినిధులు డుమ్మ కొట్టారు. మండలంలోని గ్రామాలలో నెలకొన్న సమస్యలపై వాటి సమస్యలు పరిష్కరించేందుకు ప్రతిపాదనలు, పలు ఎజెండా అంశాలను చర్చించడం కోసం ఏర్పాటు చేసిన సర్వసర సమావేశాని మొక్కుబడిగా నిర్వహించడం జిల్లాలో చర్చని అంశంగా మారింది. అసలే గ్రామాలలో సర్పంచుల పదవీకాలం మూగిసిన తర్వాత గ్రామ పంచాయతీలో పాలన కొనసాగిస్తున్నప్పటికీ ఎలాంటి పనులు ముందుకు సాగకపోవడం ఒక కారణమైతే, ప్రజా సమస్యలను పట్టించుకునే నాథుడు కరువయ్యారని ఆరోపిస్తున్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కిచ్చారెడ్డి అధ్యక్షత నిర్వహించిన సమావేశంలో ఎజెండా అంశాలకు ప్రాధాన్యత కల్పించకుండా సమావేశం నిర్వహించడం అధికారులు సమయపాలన పాటించకుండా సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కిచ్చారెడ్డి మాట్లాడుతూ.. వేసవిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని ప్రత్యేక అధికారులకు సూచించారు.

**గ్రామాల ప్రత్యేక అధికారులకు ఎంపీడీవో పేరు తెలియకపోవడం:**

గ్రామాలకు సర్పంచి పదవి కాలం గడిచిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పాలన అందించడం కోసం ప్రత్యేక అధికారులను నియమించింది. సర్వసభ సమావేశానికి ప్రత్యేక అధికారులు సమయానికి రాకుండా ఆలస్యంగానే వచ్చారు. స్థానిక ఎంపీడీవో అధికారి పేరు సైతం ఎవరికి తెలియకపోవడం గమనార్ధం. మళ్లీ నిర్వహించే సర్వసభ సమావేశంలో పంచాయతీ సెక్రెటరీలను హాజరు కావలసిందిగా జడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో రాఘవ, సుదర్శన్, కో ఆప్షన్ సభ్యులు, గ్రామాల ప్రత్యేక అధికారులు, , తదితరులు హాజరయ్యారు.



## విద్యావంతుడికి పట్టం కట్టండి

- పలుస రమేష్ గౌడ్

**వనపర్తి విశాల భారతి::** బలుగు బలహీన వర్గాల కోసం, వినూత్న మార్పులు తీసుకొచ్చి గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులను భావి భారత పౌరులనుగా తీర్చిదిద్దడం కోసం కృషి చేసిన వ్యక్తి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పలుస రమేష్ గౌడ్ అన్నారు. సోమవారం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బిఆర్ఎస్ అధిష్టానం నాగర్ కర్నూల్ పార్లమెంటు సిగ్మెంట్ అభ్యర్థిగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను కేటాయించిందని ఆయనను అఖండ మెజార్టీతో గెలిపించి, నాగర్ కర్నూల్ పార్లమెంటు నుంచి ఢిల్లీలో పేద ప్రజల కష్టసుఖాలపై ప్రశ్నించే నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని అన్నారు. నేడు జరిగే కార్నర్ సమావేశంలో వనపర్తి పట్టణ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మాజీ సర్పంచులు, యువత, అందరూ నిర్వహించే సమావేశంలో పాల్గొని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రైతులు పడుతున్న గోసపై, యువతకు ఉద్యోగావకాశాలు, ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఉద్దేశించి సందేశం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, జాత్రు నాయక్, జోయబ్, కంచరవి, చిట్యాల రాము, వజ్రాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## తాగునీటి కోసం అధైర్య పడొద్దు

జిల్లాలకు సరిపడెంత నీరు జలాశయాల్లో ఉంది

**వనపర్తి విశాల భారతి:**వనపర్తి, గద్వాల జిల్లాల్లోని అన్ని జలాశయాల్లో జులై, ఆగష్టు వరకు సరిపడ తాగు నీరు ఉన్నందున ప్రతి గ్రామము, ప్రతి మున్సిపాలిటీకి నల్లా ద్వారా తాగునీటిని అందించడం జరుగుతుందని పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా అన్నారు. సోమవారం జిల్లాలోని జలాశయాల్లో ఉన్న నీటి నిల్వలు, తాగునీటి సరఫరా పై తెలుసుకునేందుకు వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాలను సందర్శించారు. వనపర్తి జిల్లాలోని రామన్ పాడు, గోపాల్ దిన్నె రిజర్వాయర్లలో ఇన్ టేక్ వెల్ లను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, మిషన్ భగీరథ ఈ.ఎన్.సి. కృపాకర్ రెడ్డిల తో కలిసి పరిశీలించారు. గోపాల్ దిన్నె రిజర్వాయర్ వద్ద ముఖ్య కార్యదర్శి మీడియా తో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వేసవిలో తాగు నీటి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని ఇందులో భాగంగా అన్ని జిల్లాల కలెక్టర్లు తాగు నీటిపై క్షేత్రస్థాయిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఎక్కడ తాగు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. తాగు నీటి సరఫరాలో ఏ ఒక్క హాబిటేషన్ ఎల్లో, ఆరంజ్ లేదా రెడ్ కేటగిరిలో ఉండడానికి వీల్లేదని, అన్నీ హాబీటేశన్లు గ్రీన్ కేటగిరీలోనే ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విధులలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈ. ఎన్ .సీ కృపాకర్ రెడ్డి, సీ. ఈ . చెన్నారెడ్డి, మిషన్ భగీరథ ఎస్.ఈ జగన్ మోహన్, ఈ. ఈ మేఘా రెడ్డి, జడ్పీ సీఈవో యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీ సేవలు అభినందనీయం

**భీమదేవరపల్లి విశాల భారతి** రెడ్ క్రాస్ సొసైటీ సేవలు అభినందనీయమని మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామస్థులు అన్నారు. మండలంలో హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ మొబైల్ మెడికేర్ ఆధ్వర్యంలో వృద్ధులకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం సోమవారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ విజయ చందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్ పాపిరెడ్డి ఆదేశాలకు మేరకు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉష కోయిల ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసేబిలిటీస్ సీనియర్ సిటిజన్స్ ప్రభుత్వ సహకారంతో 60 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులకు ఇంటి వద్దనే సేవలు అందించేందుకు రెడ్ క్రాస్ సొసైటీ సేవలు



అందించడం జరుగుతుందన్నారు. ప్రతినెల గ్రామాలలో క్యాంపు నిర్వహించి వృద్ధులకు బీపీ షుగర్ రక్త పరీక్షల చేసి ఉచితంగా మందులు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మదన్ మోహన్ రావు, మహమ్మద్ మసూద్, గజ్జల రమేష్, చిట్కురి అనిల్, బొల్లి సుమన్ తదితరులు పాల్గొన్నారు.



## బండి సంజయ్ ని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

- కాంగ్రెస్,బిఆర్ఎస్ మోసపూరిత హామీలను నమ్మవద్దు
- నియోజకవర్గ కోఆర్డినేటర్ కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి

**చిగురుమామిడి,విశాల భారతి:**రాబోయే లోక్ సభ ఎన్నికల్లో కరీంనగర్ బిజెపి పార్టీ అభ్యర్థి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ను మరోసారి ఎంపిగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ చిగురుమామిడి మండలంలోని అన్ని గ్రామాల్లో మండల అధ్యక్షుడు పైడిపెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు సోమవారం గడపగడపకు జోరుగా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, హుస్నాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రచారంలో పాల్గొని కార్యకర్తల్లో మరింత జోష్ నింపారు. ఈ సందర్భంగా రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ గెలుపు కోసం గడపగడపకు ప్రచారాన్ని నిర్వహిస్తున్నామన్నారు. మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 6గ్యారంటీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి, బిఆర్ఎస్ పార్టీకి రాష్ట్ర ప్రజలను ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్,జిల్లా కార్యవర్గ సభ్యులు చెప్యాల మురళి మనోహర్,జిల్లా అధికార ప్రతినిధి పోన్నం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ ఎస్ యుఐ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశాలు

- **ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ, ఎన్ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్**

**సూర్యాపేట, విశాలభారతి:** ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశాలు సోమవారం సీతారామ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పాల్గొని మాట్లాడా రు కుందూరు రఘువీరారెడ్డిని ఉమ్మడి నల్గొండ జిల్లా ఎంపీ ఎలక్షన్లో లక్ష నలభై వేల ఓట్లతో గెలిపించుకోవాలని అన్నారు. అలాగే 17 ఎంపీ సీట్లను కాంగ్రెస్ ప్రభుత్వమే కైవసం చేసుకుని బిజెపికి, టిఆర్ఎస్ కు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. అలాగే కాంగ్రెస్ వచ్చిన తర్వాతే ఐదు లక్షలు ఉన్న ఆరోగ్యశ్రీని 10 లక్షలు చేసిందని ఇందిరమ్మ ఇల్లులు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని మహిళలకు వడ్డీ లేని రుణాలను, వచ్చే రెండు నెలల్లో రెండు లక్షల ఉద్యోగాలను ఇప్పించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని అన్నారు ఎన్ ఎస్ యు ఐ యువత ఎంపీ ఎలక్షన్లో ముందు ఉండి విస్తృత ప్రచారం చేయాలని అధిక మెజార్టీతో గెలిపించాలని ఎన్ ఎస్ యు ఐ లో కష్టపడ్డ ప్రతి వ్యక్తికి తగిన గుర్తింపు ఉంటుందని నేను కూడా ఎన్ ఎస్ యు ఐ నుంచి ఈరోజు ఎమ్మెల్సీ స్థానంలో ఉన్నాను అంటే దానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వంమె మన కాంగ్రెస్ అభ్యర్థిని అధిక మెజార్టీతోని గెలిపించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, ఎన్ ఎస్ యు ఐ అసెంబ్లీ నియోజకవర్గ ప్రెసిడెంట్ బంధం విష్ణు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజబోయిన శ్రీకాంత్, టౌన్ ప్రెసిడెంట్ చింత నవీన్ తదితరులు పాల్గొన్నారు.







# రాష్ట్రంలో బీఆర్ఎస్ కనుమరుగయింది

- **భువనగిరిలో కాంగ్రెస్ -బీజేపీ మధ్యే పోటీ**
- **హస్తం పార్టీ గెలుపు ఖాయం**
- **కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి**

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభంజనం ఖాయమని, భువనగిరి లో హస్తం హవాను ఎవరూ ఆపలేరని కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధి మన్నెగూడలోని సార్థ కన్వెన్షన్ హాల్ లో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి, కాంగ్రెస్ పార్లమెంట్ ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కార్యకర్తలకు ఎన్నికల దిశనిర్దేశం చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారం కోల్పోయిన కేవలం మూడు నెలల్లో ఆ పార్టీ భూస్థాపితం అయిపోయిందన్నారు. ఆరు గ్యారంటీల హామీలతో అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ తిరుగులేకుండా అమలు చేస్తోందని అన్నారు. దేశంలోను ఇవే గ్యారంటీలతో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతోందని అన్నారు. ప్రతి పేదవాడికి న్యాయం జరిగేది ఇందిరమ్మ రాజ్యంలోనేన్నారు. కేసీఆర్ కల్లబొల్లి కథలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కేసీఆర్ ఆగం చేశారన్నారు. అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీని ఇంటికి పంపారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ తోనే సాధ్యమని ప్రజలు నమ్మి పట్టం కట్టారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ బీజేపీ మధ్యే పోటీ ఉంటుందని అన్నారు. మతాన్ని, కులాన్ని అడ్డం పెట్టుకొని ఓట్లు అడగడానికి వస్తున్నారని, అలాంటి వారిని నమ్మొద్దన్నారు. కిరణ్ కుమార్ రెడ్డిని ఆశీర్వదించి ఓటేస్తే అభివృద్ధి పాటుపడతామని అన్నారు. పార్లమెంట్ లో ప్రజా గొంతుకనై సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ చామల కిరణ్ కుమార్ రెడ్డి పిలిస్తే పలికే చురుకైన నాయకుడన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీ అందించాలని కార్యకర్తలను కోరారు. బూత్ స్థాయి నుంచి ప్రతి కార్యకర్త క్రియాశీలకంగా పని చేయాలని సూచించారు. కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి ఎంపీగా గెలిపిస్తే అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్ రెడ్డి రాంరెడ్డి, ఈసీ శేఖర్ గౌడ్, లక్ష్మిపతి గౌడ్, రామ్మోహన్ గౌడ్, దర్పల్లి రాజశేఖర్ రెడ్డి, భూపతిగళ్ల మహిపాల్, సామ భీంరెడ్డి, వంగేటి గోపాల్ రెడ్డి, కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, కొశికె ఐలయ్య, మర్రి మాధవి మహేందర్ రెడ్డి, పుల్లగుర్రం విజయానంద్ రెడ్డి, నారని శేఖర్ గౌడ్, గుండా ధనరాజ్, అభిషేక్ రెడ్డి, నాలుగు మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపాలిటీల చైర్మన్లు, అధ్యక్షులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పెంచికలదిన్నె గ్రామంలో అగ్నిప్రమాదం

**నేరేడుచర్ల, విశాలభారతి:** మండల కేంద్రంలోని పెంచికలదిన్నె గ్రామంలో మసీదు ప్రక్కనున్న ప్రస్తుత నీటి ప్రవాహం లేని వాగు లో ఆకస్మికంగా మంటలు చెలరేగాయి. వాగు ఇరువైపులా ఉన్న నివాసులు అయోమయస్థితిలో భయభ్రాంతులకు గురయ్యారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు అప్రమత్తమై మంటలు చల్లార్చే ప్రయత్నం చేశారు. గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసుకు తెలియపరచగా వెంటనే గ్రామ పంచాయతీ వాటర్ ట్యాంక్ సిబ్బందితో పంపించారు. ఆ వాటర్ ట్యాంక్ ద్వారా మరియు చుట్టుపక్కల వారి మోటర్ నీటి పైపుల ద్వారా మంటలను చల్లార్చే ప్రయత్నం చేశారు నేరేడుచర్ల మండల కేంద్రానికి ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు వారు మండల పరిధిలోని గ్రామాలలో వేసవి కాల అధిక ఎండల దృష్ట్యా అకారణంగా అగ్ని ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయి అని వారు అన్నారు. ఇట్టి అగ్ని ప్రమాదాల నుండి ప్రజల ఆస్తులు ప్రాణాలు కాపాడుటకు మన నేరేడుచర్ల మండల పరిధిలో అగ్ని మాపక కేంద్రం ఫైర్ స్టేషన్ ను తక్షణమే ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులను వారు సంయుక్తంగా కోరారు.

ఈ అగ్ని ప్రమాద మంటలను చల్లార్చు ప్రయత్నంలో చివరి దశలో ఫైర్ ఇంజన్ వచ్చి సహకరించగా మంటలను పూర్తిస్థాయిలో ఆపగలడం జరిగింది.



## పార్లమెంట్ గడ్డపై బీజేపీ జెండా..

- **నాకు తప్ప ఎవరికీ ఓటు అడిగే హక్కు లేదు**
- **బీజేపీ మానుకోట ఎంపీ అభ్యర్థి సీతారం నాయక్**

**మరిపెడ , విశాలభారతి:** పార్లమెంట్ గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయమని మానుకోట ఎంపీ సీతారాం నాయక్ అన్నారు. సోమవారం ఆయన పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మరిపెడ మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. సీతారాం నాయక్ మాట్లాడుతూ,దేశంలో మూడోసారి బీజేపీ జెండా ఎగరటం ఖాయమని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అత్యధిక సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందని మూడో సారి కూడా మోదీయే దేశానికి ప్రధాని అవుతారని ,బీజేపీ మానుకోట ఎంపీ అభ్యర్థి సీతారం నాయక్ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం ఆయన పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మరిపెడ మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం డోర్నకల్ నియోజకవర్గ ప్రజలకు తనను గెలిపిస్తే చేయబోయే అభివృద్ధి పనులను గురించి మీడియా ముఖంగా వివరించారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటం కలేనని, మరోమారు బీజేపీ గెలిచి తీరుతుందన్నారు. అంతేకాకుండా ప్రస్తుత ఎంపీ కూడా ఈ ప్రాంతానికి పదవీ కాలంలో ఏదీ చేయలేదని, తాను ఎంపీగా ఉన్న కాలంలోనే అన్ని అభివృద్ధి పనుల చేశానని, ఇప్పటికి అవే పనులు తప్ప గత ఐదేళ్లుగా మరో అభివృద్ధి పని ఎంపీ తరపున జరగలేదని దుయ్యబట్టారు. అంతే కాకుండా డోర్నకల్ ప్రాంతంలో గిరిజనుల కోసం కళాశాలలు, పాఠశాలల ఏర్పాటుకు కృషి చేశానని, తన హయాంలోనే బాలికల వసతి గృహాలకు అన్ని రకాల వసతులు, బాలికల విద్యకు పెద్ద పీట వేస్తు బాలక వసతి గృహాలు నెలకొల్పటం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో మానుకోట నుంచి కమలం పువ్వుకు ఓటేసి గెలిపిస్తే మోదీ నుంచి ప్రత్యేక నిధులు తెప్పించి అయినా అన్ని విధాల ఈ ప్రాంతం అభివృద్ధి చేస్తానని, మండలంలో జూనియర్ కళాశాలల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. తనకు ఓటేసి గెలిపిస్తే విద్యా వ్యవస్థను పటిష్టం చేసే బాధ్యత తనదన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కమలం పువ్వుకు ఓటేసి మోదీ నాయకత్వాన్ని బలపర్చాలని కోరారు. అదే విధంగా కార్యకర్తలు ప్రధాని మోదీ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి వాటిని వివరించాలని, రిమోట్ ఏరియాల్లో పువ్వు గుర్తు గురించి అవగాహన కల్పించాలన్నారు. కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకన్న, బీజేపీ డోర్నకల్ బాధ్యులు భూక్య సంగీత, భూక్య కాంతమ్మ, మండల అధ్యక్షుడు కట్రోతు గంగాచారి, టౌన్ అధ్యక్షుడు లింగయ్య, హెస్సేన్ నాయక్, సుధాకర్ నాయక్, జగన్ నాయక్, ఈవీ రమణ, భాస్కర్, బింగి రమేష్, తదితరుల పాల్గొన్నారు.



## బిజెపి, బిఆర్ఎస్ కి ఓట్లు వేస్తే నట్టెట్ట మునిగినట్లే

- **ఆ రెండు పార్టీల కలయిక ఒకటే**

**వనపర్తి విశాల భారతి ::** బిజెపి, బిఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే నట్టేట మునిగినట్లే ఇద్దరిలో ఎవరికి ఓటు వేసినా బిజెపికి ప్రయోజనం కలుగుతుందని ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి అన్నారు. నియోజకవర్గంలో మంగంపల్లిలో గ్రామంలోని పెద్దమందడి, ఖిల్లా ఘనపురం మండలాల కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి హాజరై మాట్లాడారు. జరగబోయే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలి. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే తప్పదు. ఇప్పటికే అమలు చేసిన పథకాలు గ్యారెంటీలు అమలు చేశాం. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపించి సీఎం రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇద్దామన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి, ఖిల్లా ఘనపురం మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలు వనపర్తి మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ గారు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

**నారాయణఖేడ్, విశాల భారతి** నారాయణఖేడ్ లోని ఫంక్షన్ హాల్ లో BMP పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రకాష్ రాథోడ్, మాజీ ఎంపీ సురేష్ శెట్కార్, ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి, మాజీ ఎమ్ఎల్సి రామలు నాయక్ ఆధ్వర్యంలో 1500 మంది కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రకాష్ రాథోడ్, సురేష్ నాయక్, శ్రీనివాస్ నాయక్, వినోద్, రవి నాయక్, రమేష్ నారాయణ నగేష్ గోపాల్ మోహన్ ప్రేమ్ రాజు సర్దార్ వివిధ తాండల ప్రజలు చేరారు. ప్రకాష్ రాథోడ్ మాట్లాడతు తెలంగాణకు కెసిఆర్ మోసం చేసాడు. దేశ ప్రజలను మోడీ మోసం చేసారు. కాబట్టి రాబోయే ఎన్నికలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శెట్కార్ భారీ మెజార్టీతో గెలపించాలని అని అన్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ తండాల ప్రజలు పాల్గొన్నారు.



## కమ్యూనిస్టుగా లింగమ్మ సేవలు చిరస్మరణీయం

- **సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు**

**సూర్యాపేట, విశాలభారతి:** ఆదర్శ కమ్యూనిస్టుగా కప్పల లింగమ్మ సేవలు చిరస్మరణీయమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు శ్లాగించారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన కామ్రేడ్ కప్పల లింగమ్మ సంతాపసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల మహిళా ఉద్యమ నాయకురాలుగా లింగమ్మ నాడు సత్వరమే స్పందించి పోరాటాలు చేసి ప్రజల అభిమానాన్ని చూరగొన్నారని కొనియాడారు. భారత కమ్యూనిస్టు పార్టీ తరపున నాడు జరిగిన అనేక ప్రజా ఉద్యమాలకు లింగమ్మ పునాది లాంటి వారిని వివరించారు. సమస్య ఎక్కడ ఉంటే అక్కడ ప్రత్యక్షమై సమస్య పరిష్కారం కోసం కృషి చేసిన లింగమ్మ నాటి, నేటి తరానికి ఆదర్శవంతురాలని, తన జీవితమంతా నిస్వార్థంగా ప్రజాసేవకు అంకితమైన లింగమ్మ ఆశయ సాధన కోసం ప్రతి కమ్యూనిస్టు పునరంకితం కావాలని సాంబశివరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పల్లా వెంకట రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన లింగమ్మ చేసిన సమరశీల పోరాటాలను గుర్తు చేశారు. కామ్రేడ్ కప్పల లింగమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఇంకా ఈ సంస్మరణ సభలో సిపిఐ కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, గన్న చంద్రశేఖర్, పల్లె నరసింహ ఉస్తల సృజన జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, నెలికంటి సత్యం,అనంతుల మల్లేశ్వరి, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, బొమ్మగాని శ్రీనివాస్, దంతాల రాంబాబు, చామల అశోక్, బిజెపి నాయకులు జుట్టుకొండ సత్యనారాయణ, బండారు ధనుంజయ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి రాజా శాంతి సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జి రఘుపాల్ రెడ్డి, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత అంబలి పంపిణీ

**మంచిర్యాల, విశాల భారతి** కాసిపేట మండలంలోని దేవాపూర్ కేంద్రంలో కొక్కిరాల రఘుపతిరావు జ్ఞాపకార్ధకంగా ఉచిత అంబలి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేముల కృష్ణ చే 13 వ రోజు ఉచిత అంబలి పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. కొక్కిరాల రఘుపతిరావు కుటుంబం పేదలకు సేవ చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మారావు పేట ఎంపీటీసీ పార్వతి మల్లేష్ , దేవాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యకర్తల సమావేశానికి రండి

- **కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి**




**మోతె, విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం లో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్యులు హాజరు కావాలని మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం రోజున ఉదయం 10 గంటలకు మోతెనడిగూడెం మునగాల మండలాలకు చెందిన ప్రతి ఒక్కరు నడిగూడెం మండల కేంద్రంలో కొల్లు కోటయ్య ఫంక్షన్ హాల్లో జరిగే సమావేశానికి ముఖ్య అతిధులు భారీ నీటి పారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శాసనసభ్యులు పద్మావతి రెడ్డి హాజరైతున్నరని మండలం నుంచి ప్రతి గ్రామం నుండి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గోని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## లంబాడీ సామాజిక వర్గానికి గుర్తించాలి

**మహబూబాబాద్, విశాలభారతి:** లంబాడి సామాజిక వర్గాన్ని గుర్తించి టి,పి,సి,సి సభ్యులు డాక్టర్ లాకావత్ లక్ష్మీనారాయణ నాయక్ ను ఎమ్మెల్సీ మంత్రి రాజ్యసభ సీటు కేటాయించాలని, ఎల్,హెచ్,పి,ఎస్ ఏక్ మాత్రో రాష్ట్ర అధ్యక్షులు వాంకుడోత్ మంగీలాల్ నాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఈరోజు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎల్,హెచ్,పి,ఎస్ ఏక్ మాత్రో రాష్ట్ర అధ్యక్షులు వాంకుడోత్ మంగీలాల్ నాయక్ హాజరై మాట్లాడుతూ.. టిపిసిసి సభ్యులు డాక్టర్ లాకావత్ లక్ష్మీనారాయణ నాయక్ గత 35 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీ ని నమ్ముకొని చుట్టూ ఉండబడే అనుచర వర్గాన్ని కాపాడుకుంటూ వస్తున్నారు. అలాగే వారి భార్య ధనావతి 2006 నుండి 2011 వరకు ఉమ్మడి వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గా యానలేని సేవలు అందించారు అని అన్నారు. 2018 నుండి 2023 వరకు కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి గా కొనసాగారు. డాక్టర్ లాకావత్ లక్ష్మీనారాయణ ఎం,బి,బి,ఎస్ డి, సి,హెచ్ ఎమ్మెస్ జనరల్ సర్జన్ ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తి చేశారు అని అన్నారు. హిందీ ఇంగ్లీష్ తెలుగు భాషల్లో అనర్గాలంగా మాట్లాడగల సామర్థ్యం ఉంది అని అన్నారు. కాబట్టి డాక్టర్ లాకావుత్ లక్ష్మి నారాయణ నాయక్ లంబాడి సామాజిక వర్గం నుండి అవకాశం కల్పిస్తే లంబాడీ సామాజిక వర్గానికి సుమచిత స్థానం కల్పించారని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పై లంబాడి సామాజిక వర్గానికి పూర్తి నమ్మకం కలుగుతుందని అన్నారు. డాక్టర్ లాకావత్ లక్ష్మీనారాయణ నాయక్ కు రాజ్యసభ సీటు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్జున్, సంతోష్, గోవర్ధన్, అశోక్, పద్మ, శాంతి, దివ్య, పార్వతి, కంల్లి, తదితరులు పాల్గొన్నారు.

## లారీనీ ఢీకొట్టిన కారు

**మోతె, విశాలభారతి:** మోతె సోమవారం మండల కేంద్రంలోని డి అర్ యన్ కంపెనీ సమీపం లో ఖమ్మం నుంచి సూర్యాపేట వైపు వెళుతున్న కారు అతి వేగంతో వెనుకనుంచి లారీని డి కొట్టడం తో కారులో ఉన్న నలుగురికి గాయాలు కావడంతో 108 వాహనంలో సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దరయాప్తు చేస్తున్నట్లు ఎస్సై యాద వెందర్ రెడ్డి తెలిపారు.



## జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య

**గరిడేపల్లి, విశాలభారతి:** జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని లక్ష్మి పురం గ్రామంలో జరిగింది. స్థానిక ఎస్ఐ ఈట సైదులు తెలిపిన వివరాల ప్రకారం లక్మీపురం గ్రామానికి చెందిన జాల శ్రీరాములు(48) గత రెండు సంవత్సరాలుగా అనారోగ్యంతో భాధ పడుతున్నాడని, రెండు సంవత్సరాల నుంచి తన ఆరోగ్యం నయం కాకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఇంటిలో ఎవరు లేని సమయంలో మోనో క్రోటో పాస్ పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో వెళ్లాడన్నారు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు మృతున్ని హుజూర్ నగర్ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించగా చికిత్స పొందుతూ మరణించినాడని తెలిపారు. మృతుని భార్య జాల



జ్యోతి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి ధర్యాప్తు జరపడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. కాగా మృతునికి ఒక కుమారుడు, కుమార్తె కలరు.



## క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేత

**చౌటుప్పల్, విశాలభారతి:** మండలంలోని ఎల్లగిరి గ్రామంలో ఎల్లగిరి ప్రీమియర్ లీగ క్రికెట్ టోర్నమెంట్ గత నాలుగు వారాలుగా కొనసాగడం జరుగుతుంది. అయితే నిన్న ఫైనల్ మ్యాచ్ నిర్వహించడం జరిగింది. ఈ ఫైనల్ మ్యాచ్ విజేతగా అంజన్న వారియర్స్ మొదటి బహుమతి గెలవగా వారికి నగదు బహుమతి దాతగా ఖురేషి ట్రేడర్స్ ఓనర్ మహమ్మద్ ఖలీల్ మరియు కొత్త శ్రీశైలం యాదవ్ 66789 ఇవ్వడం జరిగింది. ద్వితీయ విజేతగా గణపతి బోర్వెల్స్ నిలిచింది. వారికి బహుమతిగా శ్రీకర ఇంఫ్రా డెవలపర్స్ ఓనర్ గోపాల శ్రీశైలం యాదవ్ 30000 ఇవ్వడం జరిగింది. అదేవిధంగా షీల్డ్ దాత కందగట్ల పద్మ రెడ్డి మాజీ ఉప సర్పంచ్ ఎలగిరి ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎలగిరి గ్రామ సర్పంచ్ రిక్కల ఇంద్ర సత్తిరెడ్డి,ఉప సర్పంచ్ సాయిరెడ్డి బుచ్చిరెడ్డి,కోఆప్షన్ సభ్యులు రిక్కల జంగారెడ్డి,కొత్త పర్వతాలు యాదవ్, వెంకట్రాం రెడ్డి,బాలకృష్ణ రెడ్డి,మహమ్మద్ ఇబ్రహీం,ఎక్స్ కో ఆప్షన్ నెంబర్ చౌటుప్పల్ మండల పరిషత్ రిక్కల మహేందర్ రెడ్డి, కందకట్ల జంగారెడ్డి ,మారగొని కోటి తదితరులు పాల్గొనడం జరిగింది.



## సూపర్ మార్కెట్ సమీపంలో మజ్జిగ పంపిణీ

**నేరేడుచర్ల ,విశాలభారతి**: మున్సిపాలిటీ పరిధిలో సాయి సిరి సూపర్ మార్కెట్ నందు మజ్జిగ పంపిణీ మరియు చలివేంద్రాన్ని దాతల సహకారంతో ఏర్పాటు చేయడం జరిగింది దానిలో భాగంగా 11వ రోజు సోమవారం శ్రీ సాయి చరణ్ బిర్యాని పాయింట్ వారు తిగుళ్ల కొండలు అరుణ దంపతుల చిన్న కుమారుడు అభినయ పుట్టినరోజు సందర్భంగా పెద్ద కుమారుడు సాయి చరణ్ సోమవారం దద్దోజనం మరియు మంచిగా పంపిణీ చేయడానికి ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమం యారవ సురేష్ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ హుజూర్నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు పాల్గొన్నారు దద్దోజనం మజ్జిగ పంపిణీ అనంతరం వారు మాట్లాడుతూ శ్రీ సాయి చరణ్ బిర్యానీ పాయింట్ వారు తిగుళ్ల కొండలు అరుణ దంపతుల చిన్న కుమారుడు అభినయ్ పుట్టినరోజు సందర్భంగా పెద్ద కుమారుడు సాయి చరణ్ దద్దోజనం మరియు పంపిణీ చేయడానికి ముందుకు వచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అంతే కాకుండా చలివేంద్రానికి నీళ్ల దాత అయిన చిగుర్ల నరసయ్య స్వర్ణలత కుమారుడు చిగుర్ల సాయిరాజ్ కి కృతజ్ఞతలు తెలిపారు.



## ఏసీబీకి చిక్కిన ఆర్టీసీ డిపో మేనేజర్

**భీమదేవరపల్లి, విశాల భారతి** ఎల్కతుర్తి మండలం పరిధిలో సోమవారం మన్విత హోటల్ లో ఆర్టీసీ డిపో మేనేజర్ డబ్బులు తీసుకుంటుండగా ఏసిబికి చిక్కిన సంఘటన చోటు చేసుకుంది. హుజూరాబాద్ డిపోకు చెందిన డ్రైవర్ తాడికొండ రవీందర్ కు డిపో మేనేజర్ శ్రీకాంత్ చార్జి మెమో ఇవ్వగా ఎత్తేయడానికి రూ. 30 వేలు డిమాండ్ చేశాడు. ముందుగా రూ. 10 వేలు ఇచ్చినప్పటికీ మిగతా డబ్బుల కోసం అడుగగా విసుగు చెంది డ్రైవర్ రవీందర్ ఏసీబీని ఆశ్రయించాడు. రూ. 20 వేలు లంచం తీసుకుంటుండగా హుజూరాబాద్ డిపో మేనేజర్ శ్రీకాంత్ ని రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ డీఎస్పీ సాంబయ్య నేతృత్వంలో అధికారులు పట్టుకున్నారు.




## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ కళా దినోత్సవం

**నేరేడుచర్ల, విశాలభారతి:** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేరేడుచర్ల మున్సిపాలిటీలోని రామాపురంలో ప్రపంచ కళా దినోత్సవ కార్యక్రమాన్ని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ బి వెంకటప్పయ్య అధ్యక్షతన ప్రపంచ కళా దినోత్సవ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు డ్రాయింగ్ చేసిన వివిధ కళాఖండాలను క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ రెడ్డి డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు ఎల్ శ్రీనివాసరావు పెంచికల్ దీన్నె జిహెచ్ఎం పరిశీలించారు. ఈ కార్యక్రమం ఉద్దేశిస్తూ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు డ్రాయింగ్ చేసిన కళాఖండాలు చాలా బాగున్నాయి అని విద్యార్థుల్లో అంతర్గత సామర్థ్యాలు సృజనాత్మకత డ్రాయింగ్ చేయడం ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యాలు పెరుగుతాయని తెలియజేశారు.

## వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు

- ఎస్పీ రాహుల్ హెగ్డే




**సూర్యాపేట, విశాలభారతి:** శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్ట పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రాహూల్ హెగ్డే ఐపిఎస్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 12 పిర్యాదు వచ్చినాయని, వివిధ సమస్యల పై బాధితుల నుండి వచ్చిన అర్జిలను , జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజావాణి లో బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదుల పై ఆయా పోలీసు స్టేషన్ ల అధికారులతో మాట్లాడుతూ పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. మహిళలను గౌరవించడం మన సంప్రదాయం, మహిళల పట్ల వేదింపులకు పాల్పడితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చట్టాలను లోబడి ప్రతి పౌరుడు నడుచుకోవాలని, చట్ట ఉల్లంఘన చర్యలకు పాల్పడవద్దు అన్నారు.

# పాఠశాల పనులు పూర్తి చేయాలి

- 576 పాఠశాలలో కమిటీల ఏర్పాటు
- ధాన్యం కొనుగోళ్లు వేగం పెంచాలి
- జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు



**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లాలోని 584 అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులను జూన్ 5వ తేదీ కల్లా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు. సోమవారం సూర్యాపేట మండలం లోని భాషా నాయక్ తండ గ్రామంలో గల(ఎంపీపీఎస్ ) మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న పనులను కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో గుర్తించబడిన 584 ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలు చదువుకోవాలని ఉద్దేశంతో వసతుల కల్పన కోసం త్రాగునీరు, విద్యుత్తు, మైనర్ బాలికల టాయిలెట్స్ ,సుందరీకరణ పనులు నిర్దేశించిన సమయంలోపు పూర్తి చేయాలని ప్రతిపాదనలు సిద్ధం చేసిన పాఠశాలలో సంబంధిత కమిటీ సభ్యులతో కలిసి పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో 576 పాఠశాలలో కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే 555 పాఠశాలల కమిటీలు బ్యాంకు ఖాతాలను ప్రారంభించారని, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.

ప్రైమరీ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ (పి ఎ సి ఎస్ )వారు ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. రైతుల కొరకు వేసిన చలవ పందిళ్ళను పరిశీలించి అసంతృప్తిని వ్యక్తం చేశారు. తేమ శాతం యంత్రం ద్వారా రైతులకు తెచ్చిన ధాన్యాన్ని దానిలో పరిశీలించారు రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చినప్పుడు ధాన్యాన్ని మంచిగా ఆరబెట్టుకుని రావాలని సూచించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉన్న రైతులు ఐరిష్ వల్ల చాలా ఇబ్బందులు గురవుతున్నామని కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చారు. దీని నుండి మినహాయింపు కోరవాల్సిందిగా ప్రభుత్వానికి తెలుపవలసిందిగా ఈ సందర్భంగా వారు కోరారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే వారికి కేటాయించడం మిల్లులకు రవాణా చేయాలని కలెక్టర్ ఆదేశించారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ ప్రసాద్,పిఎసిఎస్ వేంకట రెడ్డి, వెంకటేష్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ కార్పొరేటర్లు

**మేడిపల్లి,విశాలభారతి:** పీర్జాదిగూడ బిఆర్ఎస్ కార్పొరేటర్లు ఒక్కొక్కరుగా కారు దిగి కాంగ్రెస్ గూటికి చేరుకుంటున్నారు. మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి అధ్వర్యంలో రెండవ డివిజన్ కార్పొరేటర్ సుభాష్ నాయక్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్పొరేటర్ పాశం శశిరేఖ భర్త పాశం బుచ్చి యాదవ్ సోమవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మలిపెద్ది సుధీర్ రెడ్డి వారికి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించాడు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,కార్పొరేటర్లు అమర్ సింగ్,నవీన్ రెడ్డి,పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కవిడ కుమార్,సీనియర్ నాయకులు పాషం రాజు తదితరులు పాల్గొన్నారు.



## రైతాంగానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

- వ్యవసాయ పంటలకు బోనస్ ప్రకటించాలి
- ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల బిక్షపతి

**మహబూబాబాద్, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల తో పాటు అన్ని రకాల వ్యవసాయ పంటలకు బోనస్ ఇస్తామని ప్రకటించిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత దాని ఊసే ఎత్తడం లేదని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల బిక్షపతి అన్నారు. మహబూబాబాద్ లో జరిగిన సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి అధ్యక్షత వహించిన బిక్షపతి ప్రసంగిస్తూ.. గత ప్రభుత్వం రైతు రుణ మాఫీని అమలు చేయకుండా ఐదు సంవత్సరాల కాలం సాగదీసిందని, రెండు లక్షల రూపాయల వరకు రైతుల రుణమాఫీ చేస్తామని ప్రకటించిన ప్రస్తుత ప్రభుత్వం ఇప్పటి వరకు దాని అమలుకు పూనుకోలేదని అన్నారు. దేశంలో కొనసాగుతున్న రైతు వ్యతిరేక విధానాల వలన సేద్యం కుంటుపడే పరిస్థితి వచ్చిందని, వ్యవసాయ రంగానికి చేయూత నిచ్చి రైతాంగాన్ని ఆదుకోకపోతే దేశం ప్రమాదంలో పడుతుందని ఆయన అన్నారు. ఎన్నికలకు ముందు పాలక పార్టీలు వ్యవసాయ రంగానికి రైతాంగానికి, ఇచ్చిన హామీలను సైతం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయకుండా నమ్మకద్రోహానికి పాల్పడటం ఆనవాయితీగా మారిందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వాల సహాయ సహకారాలు లేకుండా వ్యవసాయం ముందుకు సాగదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యత నిచ్చి వ్యవసాయ రంగాన్ని కాపాడాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జడ సత్యనారాయణ, యదల్లపల్లి సత్యం, సహాయ కార్యదర్శి గౌని ఐలయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాచర్ల బాలరాజు, బానోత్ ఊక్లా, బూర్క వెంకటయ్య, ఎం గిరి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ లో చేరిక

- శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి చేరుతున్నారని కాంగ్రెస్ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. సోమవారం చందానగర్ డివిజన్ సీనియర్ నాయకులు సునీత ప్రభాకర్ రెడ్డి,పిఏ నగర్ బిఆర్ఎస్ నాయకులు గంగారం జీతయ్య, కే చంద్రయ్య,సురేష్ ముదిరాజ్, ఆధ్వర్యంలో స్థానిక నాయకులు,యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ గౌస్, పార్వతి,శాంతి,పర్వీన్ బేగం, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

- పినపాక ఎంపీడీఓ రామకృష్ణ



**పినపాక, విశాలభారతి :** గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న పనులను, అభివృద్ధి పనులను పారదర్శకంగా నిర్వహించాలని పినపాక ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. సోమవారం పినపాక మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శిలు, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు, పంచాయతీ రాజ్, ఈజీఎస్, పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీఓ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధి హామీ కూలీల ఆధార్ సీడింగ్ ను 100 శాతం పూర్తి చేయాలని సూచించారు. గ్రామాల్లో ఇంటి పన్నులు వసూలు 100 శాతం పూర్తి చేయాలన్నారు. నర్సరీలను సక్రమంగా నిర్వహించాలని ఆయన అన్నారు. తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, పల్లె ప్రకృతివనం, సెగ్రిగేషన్ షెడ్డు, వైకుంఠధామం, మొక్కల పెంపకం, పారిశుధ్యం, తదితర పనులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించేలా ఉపాధిహామీ పనులు చేపట్టాలని సూచించారు.గ్రామాల్లో పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఏపీఓ వీరభద్రస్వామి ,పంచాయతీ కార్యదర్శులు ,ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.




## బిఆర్ఎస్ సమన్వయ కమిటీ సమావేశం

- నూతన అధ్యక్షుడిగా యాసారం శ్రీనివాస్.

**మేడిపల్లి,విశాలభారతి:**పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధ్యక్షతన నూతన సమన్వయ కమిటీల ఏర్పాటులో భాగంగా నిర్వహించిన సమావేశంలో 4వ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాలొన్ని సమగ్రంగా చర్చించారు. డివిజన్ నాయకులు, పార్టీ శ్రేణుల అభిప్రాయం మేరకు నూతన అధ్యక్షుడు యాసారం శ్రీనివాస్ , జనరల్ సెక్రటరీ కే. రాజేష్ ఖన్నా, వర్కింగ్ ప్రెసిడెంట్ చుంచు మల్లిఖార్జున్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ వారికి శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు డివిజన్ పూర్తి స్థాయి కమిటీ ఏర్పాటు చేయడంతో పాటు బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు.



## వృత్తికి ఆరోగ్యానికి ప్రాధాన్యతనిచ్చినవాడు విజయ్ కుమార్

- అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ ఘనంగా షష్టిపూర్తి వేడుకలు

**సికింద్రాబాద్ ,విశాలభారతి:** ఓయూ టెక్నికల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శీలం విజయ్ కుమార్ గ్రేస్ మార్గరెట్ షష్టిపూర్తి జయంతి కార్యక్రమన్ని ఓయూ నాన్ టీచింగ్ హోమ్ లో ఘనంగా నిర్వహించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం టెక్నికల్ టెక్నికల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శీలం విజయ్ కుమార్ గ్రేస్ మార్గరెట్ మార్గరెట్ దంపతుల షష్టిపూర్తి ఉత్సవాన్ని ఆయన కుటుంబ సభ్యులు ఓయూ ఉద్యోగ సంఘాల నాయకుల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఓయూ ఎన్జీవోఎస్ అధ్యక్షుడు బియ్యాని. జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ. క్రమశిక్షణకు మారుపేరు విజయకుమార్ అని నిత్యం తన ఉద్యోగుల అభివృద్ధి సంక్షేమం కోసం పాటుపడుతూ , వారి సమస్యల పైన రాజీలేని పోరాటం చేస్తూ అందరివాడుగా మన్నలు పొందిన వ్యక్తి విజయ్ కుమార్ అన్నారు. ఒకపక్క వృత్తిలో నే రాణిస్తూ మరొకవైపు ఉద్యోగ సంఘాల నేతగా పేరుపొందుతూ కుటుంభ సభ్యుల , ఉద్యోగుల , అధికారుల , మన్ననలు పొందటం అది ఆయనకే సాధ్యమన్నారు. వృత్తిని ఉద్యోగ ధర్మన్ని పాటిస్తూ తన ఆరోగ్యానికి ప్రథమ ప్రధాని చేస్తూ నేడు ఇంత ఉత్సాహంగా ఫిట్నెస్ తో ఉన్నాడంటే దాని కారణం తన ఆరోగ్య రహస్యమే అన్నారు. ఈ సందర్భంగా ఓయూ మూడు ఉద్యోగ సంఘాల నేతలు ప్రతినిధులు కాంట్రాక్ట్ టైం స్కేల్ ఉద్యోగులు విజయకుమార్ కుటుంభ సభ్యులు బంధుమిత్రులు , ఘనంగా ఘనంగా విజయ్ కుమార్ ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఓయూ మూడు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు అక్బర్ బేగ్, నాగరాజారావుబ్, జలీల్ ,ఎగ్ బాల్ , రాజేశ్వరరావు , మల్లేష్ , యూసుఫ్ , శంకరయ్య , భీమయ్య , అశోక్ , అరుణ్ కుమార్ ,ఎస్ అభిలాష్, సలోమి, ప్రత్యూష , రోజలిన్, సుకన్య , అమ్ములు, నిరంజన్ ఉద్యోగులు పాల్గొన్నారు.





## భావవ్యక్తీకరణపైనే విజయం ఆధారపడి ఉంటుంది

- జర్నలిజంపై హిందూ బిజినెస్ లైన్ పూర్వ అసోసియేట్ ఎడిటర్ సోమశేఖర్ వ్యాఖ్య

**పటాన్ చెరు,విశాలభారతి**:
జర్నలిజంలో విజయం సాధించాలంటే భావవ్యక్తీకరణ, ప్రేక్షకులను కట్టిపడేసే సామర్థ్యంపై ఆధారపడి ఉంటుందని హిందూ బిజినెస్ లైన్ పూర్వ అసోసియేట్ ఎడిటర్, బ్యూరో చీఫ్ సోమశేఖర్ ములుగు అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎహెచ్ఎస్)లోని మీడియా స్టడీస్ అండ్ విజువల్ కమ్యూనికేషన్స్ విభాగం 'జర్నలిజంలో మార్గదర్శనం భావవ్యక్తీకరణ స్వేచ్ఛ, ప్రజా ప్రయోజనాలు అనే అంశంపై సోమవారం అతిథ్య ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించింది. జర్నలిజం ఐదు దశల గురించి (195090 ప్రతికలు, రేడియో: ఆర్థిక సంస్కరణ నేపథ్యంలో 1991 నుంచి ఫెనాన్షియల్ న్యూస్ పేపర్ల ఆగమనం: గూగుల్ సృద్ధితో 2000 నుంచి డిజిటల్ మీడియా: 201020 సోషల్ మీడియా నిబృంభణ: ఇక కోనిడ్ నేపథ్యం, కృత్రిమ మేథల సాయంతో వర్తమాన పాత్రికేయం), సాంకేతిక పురోగతితో పరిశ్రమ, పాత్రికేయం ఎలా రూపాంతరం చెందాయో సోమశేఖర్ వివరించారు. ప్రారంభ దశంలో సంప్రదాయ వార్తాపత్రికలు, రేడియో నుంచి ఇటీవలి డిజిటల్ మీడియా, సామాజిక వేదికల అని ర్భావం వరకు, మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిజం నిరంతరం అభివృద్ధి చెందిందని ఆయన పేర్కొన్నారు.
జర్నలిజంలో మంచి రచన, మాట్లాడే నైపుణ్యాల ప్రాముఖ్యతను నొక్కిచెప్పిన సోమశేఖర్, కంటెంట్ రెటింగ్, ఫ్రీలాన్స్ అవకాశాలను అన్వేషించాలని ఔత్సాహిక పాత్రికేయులను ప్రోత్సహించారు. యూట్యూబ్, ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల పెరుగుదలను ప్రస్తావిస్తూ, ఇక్కడ ఆయా వ్యక్తులు తను ప్రతిభను ప్రదర్శించవచ్చని, తాము అనుకున్నది ఎటువంటి పరిమితులు లేదా నిబంధనల చట్రం వంటివి లేకుండా చెప్పొచ్చని, సొంత ప్రేక్షకులు / వీక్షకులను పొందవచ్చని చెప్పారు. వర్ధమాన జర్నలిస్టులు తమ నెపుణ్యం ఆధారంగా మీడియాను ఎంచుకోవాలని, మంచి కథనం, దానిని ఆకట్టుకునేలా చెప్పగలిగే సామర్థ్యాలను పెంపొందించుకోవడం పై దృష్టి పెట్టాలని సోమశేఖర్ సూచించారు. కార్యక్రమంలో జీఎహెచ్ఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సన్నీ గోస్మాన్ జోస్, మీడియా స్టడీస్ అండ్ విజువల్ కమ్యూనికేషన్స్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ గడగమ్మ బాలకృష్ణ, కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ గామన్ పాలెం, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# బిజెపి పార్టీలో చేరికలు

**మరిపెడ, విశాలభారతి:** డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండల కేంద్రం నుంచి ఓ బి సి మోర్చా అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుంచి పార్లమెంట్ అభ్యర్థి సీతారాం నాయక్ వారికి పార్టీ కండువ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. డోర్నకల్ అసెంబ్లీ కన్వీనర్ ఆకుల హరికృష్ణ, సొంటి మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ మహబూబాద్ పార్లమెంట్లో బిజెపి పార్టీ అభ్యర్థి ప్రొఫెసర్ సీతారాం నాయక్ 50,000 మెజార్టీతో గెలవబోతున్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ మండలం ఓబిసి మోర్చా అధ్యక్షుడు సొంటి మహేష్ కుమార్ గౌడ్, అసెంబ్లీ ఓబిసి మోర్చా కన్వీనర్ ఆకుల హరికృష్ణ ,నరేందర్, మధు, సురేష్, శ్రీను, శేఖర్, సతీష్, శ్రీహరి నరేందర్తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరాముని ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలి

**సూర్యాపేట, విశాలభారతి:** శ్రీరాముని దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమ నరసయ్య తెలిపారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీ వేదాంత భజన మందిరంలో జరుగుతున్న శ్రీ సీతారామచంద్ర స్వామి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ పంచ సూక్త సహిత మూల మంత్ర మహా పూర్ణాహుతి కార్యక్రమం లో పాల్గొని స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ వేదాంత భజన మందిరంలో గత 75 సంవత్సరాలుగా శ్రీరామనవమి ఉత్సవములు నిర్వహించటం అభినందనీయమని తెలిపారు. ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా వుంటాయని వేద పండితులు తెలపడం హర్షనియమని, సకాలంలో వర్షాలు పడి రైతులు సుఖ సంతోషాలతో తులతూగాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల మన్ననలు పొందుతుందని కొనియాడారు. శ్రీరామ నవమి నవరాత్రుల సందర్భంగా జరుగు అన్నప్రసాద కార్యక్రమానికి సంపూర్ణ అన్నదాతగా వ్యవహరించి 10 క్వింటాల బియ్యం విరాళం ప్రకటించడంతో మందిర ప్రాంగణంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. దేవాలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మందిర అధ్యక్ష కార్యదర్శులు రాచర్ల వెంకటేశ్వరరావు నకరి కంటి రాజశేఖర్ కోశాధికారి సోమ అశోక్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మొరిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





# హరీష్ రావుకు వేల కోట్లు ఎలా వచ్చాయ్?

- వంగి వంగి కాళ్ళు మొక్కింది ఎవరు?
- ప్రపంచంలో ఎక్కడా లేని కుంభకోణం ధరణి
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

**పటాన్ చెరు,విశాలభారతి:**మీచరిత్ర చెప్పమంటారా..? మాజీ మంత్రి హరీష్ రావుకు వేల కోట్లు ఎలా వచ్చాయ్? వంగి వంగి కాళ్ళు మొక్కింది ఎవరు? ప్రపంచంలో ఎక్కడా లేని కుంభకోణం ఉందంటే ధరణి"యేనని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. సోమవారం సాయంత్రం పటాన్ చెరు అసెంబ్లీలో 18న జరిగే ముఖ్య కార్యకర్తల సమావేశం గురించి రామచంద్రపురంలోని శ్రీ కన్వెన్షన్ హాలులో నియోజకవర్గ ఇన్చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హన్మంతరావుతో కలిసి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి దామోదర రాజనర్సింహ బీఆర్ఎస్ నేతలపై ఫైర్ అయ్యారు. రబ్బరు చెప్పులు వేసుకుని వచ్చిన హరీష్ రావుకు వేల కోట్ల రూపాయలు ఎలా వచ్చాయి.. చరిత్ర చెప్పమంటావా? అంటూ వ్యాఖ్యానించారు. వంగి వంగి కాళ్ళు మొక్కింది అప్పుడున్న కలెక్టర్ వెంకట్రామిరెడ్డి కాదా.! చరిత్ర చెప్పనా అని అన్నారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు కట్టినప్పుడు కలెక్టర్ ఎవరు.?దానివల్ల ఎంతమంది నిర్వాసితులు భూమిని కోల్పోయారు చెప్పమంటావా అన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని కుంభకోణం ఉందంటే ధరణి మాత్రమేనని స్పష్టం చేశారు. 7 లక్షల కోట్లు అప్పుల పాలు చేసింది టిఆర్ఎస్ ప్రభుత్వమేనని దుయ్యబట్టారు. ఫోన్ ట్యాపింగ్ గురించి మాట్లాడమంటారా? ఆస్తుల గురించి మాట్లాడమంటారా? అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. 25 ఏళ్ల కిందట బీఆర్ఎస్ నేతల పరిస్థితి ఏంటి ఇప్పుడు వారి ఆస్తుల విలువ ఎంతో తెలుసా అని చెప్పారు. నాడు 25 లక్షల భూమిని పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పోచంపాడును కట్టించిందని మంత్రి గుర్తు చేశారు. ఆనాడు పార్లమెంటులో రెండు సీట్లున్న టిఆర్ఎస్ తెలంగాణ తేలేదని, కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చిందన్నారు. తెలంగాణ వచ్చాక అభివృద్ధి, అద్భుతాలు జరుగుతాయని అనుకున్నాం..కానీ తొమ్మిదిన్నర ఏళ్లలో మోసానికి, దగాకు గురి కావలసి వచ్చిందన్నారు. ప్రజాస్వామ్యంలో ఎంతటి వాడినైనా చరమగీతం పాడేశక్తి ఒక ఓటు ఆయుధానికే ఉందని స్పష్టం చేశారు. ఓటు ఒక ఆయుధమని, అభ్యర్థి చరిత్ర, ప్రాంతం, కావాల్సింది ఏమిటో సరిగా చూసుకుని ఓటు వెయ్యాలని సూచించారు. ప్రతి ఒక్కరిలో ప్రశ్నించే తత్వం ఉండాలని, ఓటు ఎవరికి వేయాలో ఆలోచించుకోవాలని కోరారు . పేద కుటుంబం నుంచి వచ్చిన నీలం మధును గెలిపించుకోవలసిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందని మంత్రి పేర్కొన్నారు. సమావేశంలో పటాన్ చెరు ఎలక్షన్ ఇంచార్జి శ్యామ్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్యామ్ రావు, పటాన్ చెరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, పీసీసీ మెంబర్ శ్రీనివాస్, బొల్లారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి, జిన్నారం ఎంపీపీ రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మండలల అధ్యక్షులు వడ్డే కృష్ణ, నర్సింగ్ రావు, సుధాకర్ గౌడ్,పట్టణ మున్సిపల్ అధ్యక్షులు,పార్టీ ముఖ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**అందరం కలిసి నీలం మధును గెలిపిద్దాం..**
**- కాంగ్రెస్ నేత కాట శ్రీనివాస్ గౌడ్**

ఎవరి ఆదేశాలు అవసరంలేదని, పార్టీ ఆదేశాల మేరకు మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కోసం పనిచేయాలని పటాన్ చెరు అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ కు భయపడకుండా ఎలాగైతే పనిచేశారో ఈ పార్లమెంటు ఎన్నికలలో పనిచేసి ఈ ప్రాంతం నుంచి అత్యధిక మెజారిటీ సాధించాలని కార్యకర్తలకు సూచించారు.





# నీలం మధు కార్యాలయానికి విచ్చేసిన మంత్రి దామోదర రాజనరసింహా

- మంత్రిని స్వాగతం పలికిన నీలం మధు ముదిరాజ్
- ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించిన మంత్రి

**పటాన్ చెరు,విశాలభారతి:**రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోద రాజనర్సింహాతో మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ భేటి అయ్యారు. సోమవారం చిట్కుల్లోని ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ క్యాంపు కార్యాలయానికి మంత్రి దామోదర రాజనర్సింహా సోమవారం విచ్చేశారు. ఈ సందర్భంగా నీలం మధు మంత్రికి పూల భోకే ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి దామోదర్ రాజనర్సింహ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా అనుసరించాల్సిన అంశాలపై నీలం మధుతో సుదీర్ఘంగా చర్చించారు. మెదక్ పార్లమెంట్ పరిధిలోని మెదక్, నర్సాపూర్, సంగారెడ్డి, పటాన్ చెరు, సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక అసెంబ్లీ నియోజకవర్గాలలో నెలకొన్న పరిస్థితులను మధును అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గ స్థాయిలో నిర్వహించనున్న ఎన్నికల సన్నాహక సమావేశాలు, పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలపై మంత్రి పలు సూచనలు చేశారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలా పార్టీ కార్యకర్తలను సమయత్తం చేయాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు.



# ఉపాధి హామీ పనికి అన్ని సౌకర్యాలు కల్పించాలి

- ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు,
- జిల్లా ప్రధాన కార్యదర్శి జి సక్రు ప్రభుత్వానికి డిమాండ్

**డోర్నకల్, విశాలభారతి:** ఉపాధి పని జరుగుతున్న ప్రదేశాలలో కనీస వసతులు అయిన టెంటు మంచినీరు మెడికల్ కిట్లు వగైరా లేవని ఎండాకాలంలో మమ్మురంగా జరుగుతున్న ఉపాధి హామీ పనులలో కనీస వసతులు లేకపోవడంతో ఉపాధి కూలీలు ఇబ్బందులకు గురవుతున్నారని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు జిల్లా ప్రధాన కార్యదర్శి జి సక్రులు వాపోయారు. డోర్నకల్ మండలం తహసిల్దార్ బంజర గ్రామంలో అఖిలభారత రైతు కులి సంఘం జిల్లా అధ్యక్షులు యాస వెంకట్ నారాయణ అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు ప్రసంగిస్తూ ఉపాధి కూలికి 200 రోజులు పని కల్పించాలి కనీస వేతనం 600 రూపాయలు రోజుకు చెల్లించాలని వారం వారం వేతనం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు పుణ్యం బిక్షం, ఆలకుంట సాయిలు, ఉడుగుల లింగన్న, చింత వెంకన్న, తోకల వెంకన్న, బట్టు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# చేవెళ్ల గడ్డపై మూడో సారి హ్యాట్రిక్ గా బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం

- శేరిలింగంపల్లి గడ్డ బీఆర్ఎస్ పార్టీ అడ్డా
- రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం
- ప్రచార వాహనాలకు జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ.

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**చేవెళ్ల గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని శేరిలింగంపల్లి ఎంఎల్ఏ అరెకాపూడి గాంధీ అన్నారు.చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ నివాసం వద్ద ఎన్నికల ప్రచార వాహనాలను కార్పొరేటర్లు మాధవరం రంగారావు,నార్నె శ్రీనివాసరావు లతో కలిసి జెండా ఊపి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.అందులో భాగంగా ప్రచార వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. గల్లీ,గల్లీ,వాడా,వాడాల తిరిగి ప్రచారం ముమ్మరం చేస్తామని , కాసాని ని అఖండ మెజారిటీతో గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇద్దామని, ఎమ్మెల్యే గాంధీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని,ఈ సారి కూడా పార్టీ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇస్తామన్నారు. పార్టీ రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఇతర పార్టీల నుండి పోటీ చేస్తున్నారని ఆ ఇద్దరిని ఓడించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజల నుండి వ్యతిరేకత ఎదుర్కొంటుందని, కేసీఆర్ ని ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్దామని,అందరిని సమన్వయం చేసుకుంటూ ప్రజలలోకి వెళ్లాలని, ప్రతి గడప గడప కి వెళ్లి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి ని వివరిస్తూ ఓట్లు అడుగుదామని ఎమ్మెల్యే తెలియచేసారు. కేసీఆర్ బీసీ సామాజిక వర్గానికి పెద్ద పీట వేశారు అని, బీసీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నిలబెట్టడం జరిగినదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు భిక్షపతి ముదిరాజు,సంతోష్ రావు, కాశినాథ్ యాదవ్,చిన్నోళ్ల శ్రీనివాస్, రాజేష్ చంద్ర, రాము, జగన్,తదితరులు పాల్గొన్నారు.



# భూపాల్ రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి

- కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డితో భేటీ

**పటాన్ చెరు,విశాలభారతి:**
జూబ్లీ హిల్స్ లోని మాజీ ప్రొటెం చైర్మన్ భూపాల్ రెడ్డి నివాసంలో మెదక్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో కలసి భూపాల్ రెడ్డి కలిసిన అనంతరం రామచంద్రపురంలో మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ సింధూ ఆదర్శ్ రెడ్డినీ కలిశారు. ఎంపి ఎన్నికలలో గెలుపు కోసం తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీకి భారీ



మెజారిటీ అందిస్తామని భూపాల్ రెడ్డి వెంకటరామిరెడ్డికి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, జగన్నాథ్ రెడ్డి, సర్కిల్ అధ్యక్షులు పరమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు బూన్, దిలీప్, జాని తదితరులు పాల్గొన్నారు.





# రిటైర్డ్ ఉద్యోగుల భవన నిర్మాణానికి కోమటిరెడ్డి సహకారం

- భవన నిర్మాణానికి 2,50,000 రూ సహాయం
- తుంగతుర్తి మార్కెట కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ద్వారా అందజేత
- భువనగిరి ఎంపీగా ఉన్నప్పుడు హామీ

**నూతనకల్ ,విశాలభారతి:**ఆకలంటూ, ఆపదంటూ, అవసరమంటూ తన దగ్గరికి వచ్చిన ప్రజలకు తెలంగాణ రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కాదుఅనకుండా, లేదుఅనకుండా నిత్యం ఆర్థిక, సహాయం సహకరిస్తుంటారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో వేలాదిమంది కుటుంబాలకు ఆదుకున్నారు. తాజాగా సూర్యాపేట జిల్లా నూతనకల్ మండల కేంద్రానికి రిటైర్డ్ ఉద్యోగుల భవన నిర్మాణానికి 2,50,000 రూపాయలను తుంగతుర్తి మార్కెట కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ద్వారా అందజేశారు. గతంలో కోమటిరెడ్డి ఎంపిగా ఉన్న సమయంలో నూతనకల్ మండల కేంద్రానికి రిటైర్డ్ ఉద్యోగుల తనని కల్సి తమ సమస్యలు విన్నవించుకున్నారు. అప్పుడు
మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రిటైర్డ్ ఉద్యోగుల భవన నిర్మాణానికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. సోమవారం ఉద్యోగుల భవనం నిర్మాణం జరు



గుతున్న తరుణంలో మంత్రివర్యులు తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ పంపారు. దాంతో ఆయన దగ్గర ఉండి మరి భవన స్లాబ్ వేపించారు. అనంతరం తీగల గిరిధర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పాటుపడుతున్న గొప్ప ప్రజానాయకుడు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారిని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి నూతనకల్ మండల అధ్యక్షుడు ఏలేటి నారాయణ రెడ్డి, కార్యదర్శి బండి కృష్ణయ్య, గౌరవ అధ్యక్షుడు జి హనుమంతరావు, వారు మంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు నూతనకల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొడ్డుపల్లి అంజయ్య, మండల నాయకులు, సాబాది వాసు, బండపల్లి చంద్రు, తదితరులు పాల్గొన్నారు.



# మధుయాష్కి గౌడ్ కి మాతృవియోగం

- నివాళులర్పించిన మంత్రులు ఇతర ప్రముఖులు

టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ మాతృమూర్తి యాష్కి అనసూయ (85) పరమాపదించారు. సోమవారం ఉదయం 8.30 గంటల సమయంలో బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 10 లోని మధుయాష్కి గౌడ్ ఇంట్లో ఎలాంటి కదలికలు లేని స్థితిలో ఉన్న ఆమెను సమీపంలోని ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కొన్ని రోజులుగా ఆమె వృద్ధాప్య సమస్యలతో కూడిన అస్వస్థతో బాధపడుతున్నారు. మధ్యాహ్నం మూడు గంటల వరకు బంజారాహిల్స్ లోని ఇంట్లోనే ఆమె పార్థివ దేహాన్ని ఉంచారు. జాతీయ నేతగా ఎదిగేందుకు చిన్నప్పటి నుంచి తనకు నేర్పిన క్రమశిక్షణ, ఉన్నత చదువులు చదివేందుకు అందించిన ప్రోత్సాహాన్ని మధు యాష్కి గౌడ్ గుర్తు చేసుకుని కంటతడి పెట్టుకున్నారు.

**ప్రముఖుల నివాళి**

ఇరిగేషన్ శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి, గిరిజన శాఖ మంత్రివర్యులు సీతక్క, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి, మాజీ మంత్రి రాజేశం గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేత కెవిపి రామచంద్రరావు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మందుల సామేలు , ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి , మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, , కార్పొరేషన్ల చైర్మన్లు మల్ రెడ్డి రామ్ రెడ్డి, నూతి శ్రీకాంత్ గౌడ్, ఫహీం, గీత కార్మిక కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ లతో పాటు మధుయాష్కి గౌడ్ స్నేహితులు, అభిమానులు తదితరులు వచ్చి అనసూయమ్మ పార్థివ దేహానికి హానికి నివాళులర్పించారు. మధుయాష్కి గౌడ్ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

**సంతాపం ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

మధుయాష్కి గౌడ్ మాతృమూర్తి అనసూయమ్మ మరణం విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తన సంతాపాన్ని ప్రకటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇతర మంత్రులు, ప్రముఖులు కూడా సంతాపాన్ని ప్రకటించారు. పార్థివ దేహాన్ని సాయంత్రం 4 గంటలకు హయత్ నగర్ లోని పాత ఇంటికి తీసుకెళ్లారు. అక్కడ బంధువులు, పాత హయత్ నగర్ గ్రామస్తుల తో పాటు ఎల్బీనగర్ నియోజకవర్గ నాయకులు హాజరై నివాళులర్పించారు. సాయంత్రం 6.30 గంటలకు హయత్ నగర్ రేడియో స్టేషన్ పక్కన ఉన్న వారి వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు నిర్వహించారు.



# మహేష్, రాజమౌళి సర్‌ప్రైజ్

మహేష్ బాబు, రాజమౌళి కాంబో మూవీ అంటేనే చాలా పెద్ద సర్‌ప్రైజ్. ఇక సినిమా ప్రారంభం అవ్వకుండానే, కనీసం ప్రీ ప్రొడక్షన్ వర్క్ కూడా పూర్తి అయ్యిందా లేదా అనే విషయం తెలియకుండానే ఫ్యాన్స్ మరియు ప్రేక్షకుల్లో అంచనాలు ఆకాశానికి తాకేస్తున్నాయి. రాజమౌళి ఏం చేసినా కూడా పర్‌ఫెక్ట్ గా ఉంటుంది. సెట్ ప్రాపర్టీ విషయంలో కూడా ఎంతో జాగ్రత్తలు తీసుకునే రాజమౌళి ఇక తన సినిమాల హీరోల విషయంలో, వారి లుక్ విషయంలో ఎంతటి జాగ్రత్తలు తీసుకుంటారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మహేష్ బాబును తన సినిమాలో రాజమౌళి ఎలా చూపిస్తాడు అంటూ అంతా కూడా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. రాజమౌళి కచ్చితంగా ఇప్పటి వరకు మహేష్ బాబును ప్రేక్షకులు చూడని లుక్ లో చూపించబోతున్నాడు. అలాగే పాత్ర విషయంలో కూడా చాలా సర్‌ప్రైజ్ లు ఉండి ఉంటాయి అని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఇప్పటికే మహేష్ బాబు గడ్డం పెంచి కాస్త రగ్గుడ్ లుక్ లోకి మారాడు. కనుక రాజమౌళి సినిమాలో రగ్గుడ్ లుక్ తో మహేష్ బాబు సర్ ప్రైజ్ చేసే అవకాశాలు ఉన్నాయని తెలుస్తుంది. అంతే కాకుండా మహేష్ బాబు పాత్ర స్వభావం కూడా చాలా సర్‌ప్రైజింగ్ గా ఉంటుందని టాక్ వినిపిస్తుంది. మొత్తానికి రాజమౌళి చాలా సర్‌ప్రైజ్ లను ప్లాన్ చేస్తున్నాడని, మహేష్ బాబు ఫ్యాన్స్ మాత్రమే కాకుండా తెలుగు ప్రేక్షకులు మాత్రమే కాకుండా పాన్ వరల్డ్ సినీ ప్రేక్షకులు సర్ ప్రైజ్ ఫీల్ అవ్వడం ఖాయంగా సినీ వర్గాల వారు మరియు మీడియా సర్కిల్స్ వారు మాట్లాడుకుంటున్నారు. ఈ ఏడాదిలో సినిమా ప్రారంభించాలని జక్కన్న ప్లాన్ చేస్తున్నట్లుగా సమాచారం అందుతోంది. మొదటి నుంచి కూడా ఆఫ్రికా బ్యాక్ డ్రాప్ లో సినిమా రూపొందుతున్నట్లు ప్రచారం జరుగుతుంది.



# మెగాస్టార్- గ్లోబల్ స్టార్ ఒకే పంథాలో!

మెగాస్టార్ చిరంజీవిగ్లోబల్ స్టార్ రామ్ చరణ్ మూవీ లైనప్ ఒకేలా ఉందా? ఇద్దరు ఒకే పంథాలో జర్నీ కనిపిస్తుందా? అంటే అవుననే తెలుస్తోంది. ప్రస్తుతం చిరంజీవి హీరోగా సోషియా ఫాంటసీ 'విశ్వంభర' చిత్రాన్ని వశిష్ట తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. దర్శకుడిగా వశిష్టకి రెండవ చిత్రమిది. అతడు తెరకెక్కించిన తొలి సినిమా 'బింబిసార' మంచి విజయం సాధించడంతో అదే నమ్మకంతో చిరంజీవి పిలిచి మరీ అవకాశం ఇచ్చారు. అలాగే ఆర్సీ 16 కూడా ఇలా పట్టాలెక్కిన చిత్రమిదే. ఈ చిత్రానికి బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తున్నారు. ర్శకుడిగా అతని తొలి సినిమా 'ఉప్పెన'. తొలి సినిమాతోనే బుచ్చిబాబు వంద కొట్ల క్లబ్ లో చేరాడు. ఈ నేపథ్యంలో చరణ్ బుచ్చికి రెండవ సినిమా ఛాన్స్ ఇచ్చాడు. ఇలా తండ్రీ తనయులిద్దరు ఒక సినిమాతో హిట్ కొట్టిన దర్శకులకు ఒకేసారి అవకాశం ఇవ్వడం స్టార్ హీరోల కోటాలో ఇంతవరకూ చోటు చేసుకోలేదు. పైగా ఈ రెండు సినిమాలు ఒకే ఏడాది రిలీజ్ అవుతున్నాయి. సంక్రాంతి కానుకగా 'విశ్వంభర' రిలీజ్ అవుతుంటే..అదే ఏడాది వేసవిలో ఆర్సీ 16 రిలీజ్ అయ్యే అవకాశం ఉంది. ఇక తండ్రీ తనయుల స్టార్ డమ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఒక్కో హీరో సోలోగా సునాయాసంగా ఒక్కొక్కరు 500 కోట్లు వసూళ్లు తేగల సామర్థ్యం ఉన్నవారు. 'సైరా నరసింహారెడ్డి'తో మెగాస్టార్ పాన్ ఇండియా మార్కెట్ లోకి అడుగు పెట్టిన సంగతి తెలిసిందే. కానీ ఆ సినిమా ఆశించిన ఫలితాలు సాధించలేదు. కానీ మెగాస్టార్ ఇమేజ్ కి సరైన కంటెంట్ పడితే! కోట్ల వసూళ్లు పెద్ద విషయం కాదు. ఇక చరణ్ 'ఆర్ ఆర్ ఆర్' సినిమాతో పాన్ ఇండియాలో లాంచ్ అయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం శంకర్ దర్శకత్వంలో 'గేమ్ ఛేంజర్' చేస్తున్నాడు. ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి.

# అదే నిజమైతే నిధి నిరాశకు బ్రేక్!

నటసింహ బాలకృష్ణ కథానాయకుడిగా 109వ చిత్రం బాబి దర్శకత్వంలో శర వేగంగా జరుగుతోన్న సంగతి తెలిసిందే. బాలయ్య మాస్ ఇమేజ్ ని రెట్టింపు చేస్తూ భారీ అంచనాల మధ్య మాస్ కా బాప్ అనిపించేలా బాబి తెరకెక్కిస్తోన్న చిత్రమిది. దీంతో అంచనాలు సినిమాపై అంతకంతకు రెట్టింపు అవుతున్నాయి. బాలయ్య ని ఎంతటి మాస్ రోల్ లో చూపిస్తున్నాడు? అతడి లుక్ ఎలా ఉండబోతుంది? అన్న ఎగ్జైట్ మెంట్ అభిమానుల్లో అంతకంతకు రెట్టింపు అవుతుంది. ఈ నేపథ్యంలో సినిమా గురించి ఇంట్రెస్టింగ్ అప్ డేట్ బయటకొచ్చింది. ఇందులో అందాల తార నిధి అగర్వాల్ ని ఎంపిక చేసినట్లు సమాచారం. అయితే నిధి బాలయ్యకి జోడీగా రొమాన్స్ చేస్తుందా? కీలక పాత్ర అన్నది మాత్రం క్లారిటీ లేదు. ఇంతవరకూ బాలయ్య సరసన హీరోయిన్ ఎవరు? అన్నది క్లారిటీ లేదు. వాళ్లు ..వీళ్లు నటిస్తున్నారనే ప్రచారం తప్ప సరైన సమాచారం లేదు. తాజాగా నిధి ఎంట్రీతో! ఆ ఛాన్స్ ఆమె తీసుకుంటుందా? అన్నది చూడాలి. ఇదే నిజమైతే నిధి పంట పండినట్లే. అమ్మడు రెండేళ్లగా అవకాశాల కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురు చూస్తోంది. పీకే సరసన `హరిహర వీరమల్లు` లో ఛాన్స్ అందుకున్నా? అది మధ్యలో ఆగిపోయింది. అది తిరిగి మొద లవుతుందా? లేదా? అన్నది కూడా తెలియదు. దీంతో నిధి అగర్వాల్ మరింత నిరుత్సాహ పడింది. సరిగ్గా ఇదే సమయంలో బాలయ్య ఛాన్స్ నిజమైతే బూస్టింగ్ లాంటిందని చెప్పొచ్చు. ప్రస్తుతం బాలయ్య ఎన్నికల ప్రచారం పనుల్లో బిజీగా ఉన్నారు. అవి పూర్తికాగానే మళ్లీ షూట్ లో బిజీ అవుతారు. అంతవరకూ బాలయ్య లేని సన్నివేశాలు చిత్రీకరిస్తారు. దీనిలో భాగంగా నిధి అగర్వాల్ పై కొన్ని సన్నివేశాలు చిత్రీకరించే అవకాశం ఉంది. ఇటీవలే విరామానికి ముందు వచ్చే సన్నివేశాల్ని హైదరాబాద్ లో చిత్రీకరించారు. దీనిలో భాగంగా బాలయ్యపై కొన్ని భారీ యాక్షన్ సన్నివే శాలు తెరకెక్కించారు. సినిమాలో ఈ సన్నివేశాలు బాలయ్యని ఓ రేంజ్ లో హైలైట్ చేస్తాయని ప్రచారం సాగింది.



# ఘనంగా 'తెప్పసముద్రం' ప్రీ రిలీజ్



బిగ్ బాస్ ఫేం అర్జున్ అంబటి హీరోగా, కిశోరి దాత్రక్ హీరోయిన్‌గా రవిశంకర్, చైతన్య రావు ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'తెప్ప సముద్రం'. సతీష్ రాపోలు దర్శకత్వంలో బేబీ వైష్ణవి సమర్పణలో శ్రీమణి ఎంటర్టైన్మెంట్స్ పతాకంపై నీరుకంటి మంజులా రాఘవేందర్ గౌడ్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రానికి పి. ఆర్ సంగీత దర్శకుడు. ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుని ఏప్రిల్ 19న ప్రేక్షకుల ముందు రాబోతుంది. చిత్ర ప్రమోషన్‌లో భాగంగా ట్రైలర్ లాంచ్, ప్రీరిలీజ్ ఈవెంట్‌ను చిత్ర యూనిట్ ఘనంగా నిర్వహించింది. హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ఆదివారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ తో పాటు ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచార్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి తెప్పసముద్రం సినిమాలోని మొటది పాటను లాంచ్ చేశారు. అలాగే మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి రెండో పాటను లాంచ్ చేశారు. ఇక ట్రైలర్‌ను జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచార్య రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో... నిర్మాత మహేంద్రనాథ్ మాట్లాడుతూ..''ఇదొక మంచి సోషల్ పాయింట్ మీద తీసిన సినిమా. ఇలాంటి సినిమాలు బాగా ఆడాలి. అప్పుడే మంచి సినిమాలు మరో పది వస్తాయి. అందరూ తప్పకుండా ఈ సినిమాను చూడండి'' అని చెప్పారు. చిత్ర నిర్మాత రాఘవేంద్రగౌడ్ మాట్లాడుతూ..''నేను కొత్త నిర్మాతననే భావన లేకుండా ఇక్కడున్న ప్రతిఒక్కరూ నాకు ఎంతగానో సహకరించారు. వాళ్లందరికీ నా ధన్యవాదాలు. చైతన్యగారిని మా ఇంటికి ఆహ్వానించినప్పుడు ఈ సినిమా డిస్కస్ జరిగింది. అలా ఈ సినిమా ప్రారంభమైంది. మా ఆహ్వానాన్ని మన్నించి వచ్చిన అతిథులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు. ఒక సినిమా రెడీ అవ్వాలంటే ఎంతోమంది కష్టపడాలి. డైరెక్టర్ గారు ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డారు. నేను చిన్నప్పటి నుంచి చిరంజీవి గారికి అభిమానిని. అలాంటి వాళ్ల స్ఫూర్తితోనే ఇండస్ట్రీకి వచ్చాను. రవిశంకర్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు. ఈ సినిమా ప్రతిఒక్కరూ ఎంజాయ్ చేసేలా ఉంటుంది. ఈ నెల 19న అందరూ చూసి ఆదరించాలని కోరుకుంటున్నా'' అని చెప్పారు.

# 18న తేజ సజ్జా, కార్తీక్ ఘట్టంనేని టైటిల్ ఎనౌన్స్‌మెంట్



హనుమాన్ చిత్రంతో ప్రపంచవ్యాప్తంగా చారిత్రాత్మక విజయం సాధించిన తర్వాత, సూపర్ హీరో తేజ సజ్జా ప్రతిభావంతులైన యంగ్ డైరెక్టర్ కార్తీక్ ఘట్టంనేనితో కలిసి టాలీవుడ్ యొక్క అత్యంత విజయవంతమైన నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ప్రొడక్షన్ నంబర్ 36 గా నిర్మాత టీజీ విశ్వ ప్రసాద్ ప్రతిష్టాత్మకంగా నిర్మించే ఒక గ్రాండ్ స్కేల్ పాన్ ఇండియా మూవీ ఈరోజు అధికారికంగా ప్రకటించబడింది. ఈ రోజు విడుదల చేసిన పోస్టర్ లో సూపర్ హీరో తేజ సజ్జ తన ముఖంలో ఇంటెన్సిటీ తో బ్యాక్ పోజ్ లోహుందా గా ఉన్నాడు. హనుమాన్ చిత్రం లో సాంప్రదాయ దుస్తులలో కనిపించిన తేజ ,ఇక్కడ మాత్రం స్టైలిష్ మేక్ ఓవర్ తో సూపర్ యోధాగా అద్భుతంగా కనిపించాడు. పోస్టర్ లో తన దుస్తులు మంటల్లో అంటుకోవడం గమనించవచ్చు .ఈ సినిమా టైటిల్ ని మేకర్స్ ఏప్రిల్ 18న ప్రకటించనున్నారు.. ఈగిల్ తర్వాత కార్తీక్ ఘట్టంనేని మరియు పి ఎం ఎఫ్ కు ఇది వరుసగా రెండవ ప్రాజెక్ట్. అద్భుతమైన టెక్నీషియన్ అయిన కార్తీక్ ఘట్టంనేని,తేజ సజ్జను భారీ క్యారెక్టర్లో ప్రెజెంట్ చేస్తూ లార్జర్ దాన్ లైఫ్ స్టోరీని రాశాడు. ఇది సూపర్ యోధా యొక్క సాహసోపేతమైన కథ.

# లక్ష్మీకటాక్షం నుంచి ఫస్ట్ డైలాగ్ పోస్టర్, ఫస్ట్ లుక్ రిలీజ్

ఇప్పటి వరుకు తెలుగులో చాలా తక్కువ సటైరికల్ కాన్సెప్ట్స్ వచ్చాయి అందులోను పోలిటికల్ సటైరికల్ కామెడీ మాత్రం ఇంకా తక్కువ వచ్చాయి. ఇప్పుడు అదే తరహాలో ప్రేక్షకులని నవ్వించడానికి లక్ష్మీకటాక్షం సినిమా నుండి డైలాగ్ పోస్టర్ ని రిలీజ్ చేశారు. రాజకియనాయకులు ఒక ఓటు కి ఇంత డబ్బులు అని నిర్ణయిస్తారు, కాని ఈ డైలాగ్ పోస్టర్ లో ఓటరే తన రేటును తాను నిర్ణయించుకుంటాడు. మహతి ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై వస్తున్న ఈ "లక్ష్మీకటాక్షం : ఫర్ ఓట్" కు రచన, దర్శకత్వం సూర్య అందించారు, యు. శ్రీనివాసుల రెడ్డి నిర్మించగా. అభిషేక్ రుఫుస్ సంగీతం అందించారు. ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ పరిణామాలకి చాలా ఆప్ట్ గా ఉంది ఈ డైలాగ్ పోస్టర్, అన్ని తరహ ప్రేక్షకుల నుండి విశేషమైన ఆదరణ లభిస్తుంది. సీనియర్ నటులు సాయి కుమార్ మెయిన్ ముఖ్య పాత్రలో, వినయ్, అరుణ్, దీప్తి వర్మ మెయిన్ లీడ్స్ గా చేస్తున్నారు. ఈ కథ నేపథ్యం మొత్తం తాడిపత్రిలో చిత్రీకరించినట్టు యూనిట్ పేర్కొన్నారు. త్వరలోనే సరదాగా ఉండే టీసర్ ట్రైలర్ తో ప్రేక్షకుల ముందుకు వస్తాం అని వెల్లడించారు.



కామెడీ కింగ్ అల్లరి నరేష్ ఔట్ అండ్ ఔట్ ఎంటర్టైనర్ ఆ ఒక్కటి అడక్కుతో ఆకట్టుకోవడానికి సిద్ధం అయ్యారు, ఇప్పటికే విడుదలైన టీజర్ నవ్వుల జల్లులు కురిపించింది,సినిమా పై అంచనాలు పెంచింది. చిలకా ప్రొడక్షన్స్ బ్యానర్ పై రాజీవ్ చిలక నిర్మించిన ఈ చిత్రానికి నూతన దర్శకుడు మల్లి అంకం దర్శకత్వం వహించారు. భరత్ లక్ష్మీపతి సహ నిర్మాత. ఈ సినిమాలో అల్లరి నరేష్ సరసన ఫారియా అబ్దుల్లా హీరోయిన్ గా నటిస్తోంది. ఈ రోజు, మేకర్స్ సినిమా విడుదల తేదీకి సంబంధించిన అప్డేట్ తో ముందుకు వచ్చారు. వేసవి సెలవులను పురస్కరించుకుని మే 3న ఆ ఒక్కటి అడక్కు విడుదల కానుంది. చాలా కాలం తర్వాత అల్లరి నరేష్ని పూర్తిగా ఫన్ క్యారెక్టర్ లో చూడాలని సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఆ ఒక్కటి అడక్కు ఫుల్ ఆన్ ఎంటర్టైనర్ అవుతుందని అల్లరి నరేష్ వీడియో ద్వారా హామీ ఇచ్చారు. టాలీవుడ్ బిగ్ డిస్ట్రిబ్యూషన్ హౌస్ ఏషియన్ సురేష్ ఎంటర్టైన్మెంట్ ఎల్ ఎల్ పి AP మరియు తెలంగాణ కు సంబందించిన థియేట్రికల్ హక్కులను పొందింది. తెలుగు రాష్ట్రాల్లో వారి బ్యాకప్తో ఈ సినిమా తెలుగు రాష్ట్రాల్లో భారీగా విడుదల కానుంది.



Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.